



## గణేష్ నిమజ్జనాలు

# షురూ..

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం




వార్త

సోమవారం 01, సెప్టెంబర్ 2025 16 పేజీలు


# వెనకబడ్డ.. భద్రాద్రి

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ర్యాంకులో వెనకబడ్డ భద్రాద్రి జిల్లా

- తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాకి ప్రథమ స్థానం
- ద్వితీయ స్థానంలో జనగామ జిల్లా
- తృతీయ స్థానంలో ములుగు జిల్లా
- సెప్టెంబర్ నెలలో అయినా ర్యాంక్ మెరుగుపడేలా అధికారులు కృషి చేస్తారా
- ధరల మంటలపై అధికారులు సమీక్ష జరపని అధికారులు..
- మండుతున్న ఇటుక, ఇసుక ధరలు
- అదే దారిలో సిమెంటు, స్టీలు ధరలు
- జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేని ఇటికబట్టీలు ఎన్నో
- ధరల నియంత్రణ చేయలేకపోతున్న అధికార యంత్రాంగం
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో అధికారులు మమేకం కావాలి
- క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి
- అధికారులు అనునిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ఆధార్ టెక్నికల్ సమస్యల వల్ల ఆలస్యం అయిన బిల్లులు



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గడచిన నెలలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో చేసిన కృషితో రాష్ట్రంలోని పలు జిల్లాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. ఆ జిల్లాలలో కొన్ని నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించుకొని అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో ఆగస్టు నెలలో ప్రథమ స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లా, ద్వితీయ స్థానంలో జనగామ జిల్లా, తృతీయ స్థానంలో ములుగు జిల్లా


16 లో..


**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త :** హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్ ఐఏఎస్, అధికారులు ప్రజాప్రతినిధులు ఉత్సాహంతంగా పనిచేయటానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల తీరును,అధికారుల పనితీరును ప్రామాణికంగా తీసుకుని ఆయా జిల్లాలకు ర్యాంకులు కేటాయిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఒకింత నత్త నడకనే నడుస్తుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మొదటి,రెండవ విడతలో 15260 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినాయి.మొదటి, రెండవ విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లులో 6157 బేస్మెంట్ లెవల్ పూర్తి అయినాయి.మొదటి,రెండవ విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లులో 475 స్లాబ్ లెవల్ పూర్తి అయినవి. ఈ సమాచారం జిల్లా హౌసింగ్ పిడి వారి నుండి సేకరించబడింది.

# నిలకడగా.. గోదావరి




2వ పేజీలో..


- నేడు స్వల్పంగా తగ్గుముఖం పట్టే అవకాశం
- మరో రెండు రోజుల అనంతరం పెరిగే ఛాన్స్
- రెండవ ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ
- కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక
- అధికార యంత్రాంగం అప్రమత్తం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నది ప్రవాహం నిలకడగా ఉంది. శనివారం రాత్రి 7 గంటలకు 47.50కు చేరుకుని నిలకడగా ఉన్న గోదావరి ఆదివారం ఉదయం 5 గంటలకు 47.60 అడుగులకు చేరుకుని క్రమంగా పెరుగుతూ వచ్చింది. 6 గంటలకు 47.70 అడుగులు, 7 గంటలకు 47.80 అడుగులు, 8 గంటలకు 47.90 అడుగులు, 8 గంటల 54 నిమిషాలకు 48 అడుగులు చేరుకోగా భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు ఇదే స్థాయిలో ప్రవహించిన గోదావరి 1 గంట సమయం నుంచి క్రమంగా తగ్గుతూ వచ్చింది. 1.05 గంటలకు 47.90 అడుగులకు చేరుకోగా వెంటనే రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. కాగా ఇదే

# రాజుపేట గ్రామం.. మోదే

సింగరేణి కాలరీస్ సంస్థ 18ఏళ్ల వరకు ఏ గ్రామం జోలికీపోం

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఆగస్టు 31**

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో మణుగూరు ఓసీ విస్తరణ పలు ఆందోళనలకు దారితీస్తోంది. ప్రభావిత గ్రామాల ప్రజలు తమను కూడా ఖాళీ చేయించి న్యాయబద్ధమైన పరిహారం ఇప్పించడంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ఉపాధి అవకాశాలు చూపించాలంటూ సింగరేణి ముందు పలు డిమాండ్లు




2 లో..




## రాజుపేట గ్రామం మాదే

### (మొదటి పేజీ తరువాయి..)

ఉంచుతున్నారు. ఈ నేపథ్యంలో మణుగూరు ఓసీ ఏర్పడిన నాటి నుంచి అత్యంత ప్రభావిత గ్రామంగా స్థానిక ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను సింగరేణి ముందు ఉంచడంతో పాటు పలు సందర్భాలల్లో సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలో మరోమారు మణుగూరుఓసీ విస్తరణ కోసం భూసేకరణ శరవేగంగా కొనసాగుతుండగా.. ఓసీ ప్రభావం తమ గ్రామంపై మరింత చూపే అవకాశమున్నందున తక్షణమే తమను భూసేకరణ జాబితాలో చేర్చి పరిహారం ఇవ్వడంతో పాటు పునరావాస అవకాశాలు కల్పించాలంటూ రాజుపేట గ్రామస్తులు సింగరేణికి మొరపెట్టుకుంటున్నారు. ఇటీవల సింగరేణి సంస్థ ఓసీ ప్రారంభం కోసం చేపడుతున్న భూసేకరణ విషయాలను జిల్లా కలెక్టర్‌కు తెలుపుతున్న సందర్భంలో మణుగూరు వచ్చిన కలెక్టర్‌కు గ్రామస్తులు తమ సమస్యల గోడును వెలుబుచ్చుకున్నారు. తదనంతరం మణుగూరుఓసీ విస్తరణ కోసం నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలోనూ ఇదే అంశాన్ని ప్రధాన ఎజెండాగా ఎంచుకొని పలు రాజకీయ పార్టీలు, మేధావులు రాజుపేట సంగతి తేల్చాలంటూ ధ్వజమెత్తారు. అయినప్పటికీ పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టబోయే కార్యక్రమాలు ఓసీ విస్తరణ మూలంగా తలెత్తే అంశాల పరిష్కారంపైనే అభిప్రాయ సేకరణ మొత్తం కొనసాగించి రాజుపేట సమస్యను సింగరేణి సంస్థ గాలికి వదిలేసింది. వాస్తవానికి సింగరేణి ఆ గ్రామం పేరెత్తాలంటేనే సుముఖంగా లేదు. ఇందుకు ప్రధాన కారణం. "రాజుపేట"



గ్రామం మణుగూరులో సింగరేణి ఆవిర్భావం సందర్భంగా 1974లో చేపట్టిన తొలి భూసేకరణలో ప్రధాన భాగం అవడంమూలంగానే మరోమారు గ్రామం గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నది వాదన. గ్రామాన్ని ఖాళీ చేయించాల్సి వస్తే ఒక్కపైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదని, సింగరేణి సంస్థ అనధికారికంగా ప్రకటిస్తూ వస్తుంది. మణుగూరుఓసీ విస్తరణ జరిగినప్పటికీ కొత్తగా తలెత్తబోయే పర్యావరణ ప్రతికూల అంశాలేవీ రాజుపేట గ్రామాన్ని ఇబ్బంది పెట్టబోవడంలేదని సింగరేణి సంస్థ తాను తయారుచేసుకున్న నివేదికల ద్వారా పరిస్థితిని స్పష్టంచేస్తుంది. 18ఏళ్లవరకు మణుగూరుఓసీ రాజుపేట వైపుకు ఎటువంటి విస్తరణ జరగబోదని అప్పటివరకు రాజుపేట గ్రామం గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని తన విధానాన్ని పలు నివేదికల ద్వారా, మాధ్యమాల ద్వారా వివరిస్తూ వస్తుంది. రాజుపేట గ్రామస్తులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలుగా బొగ్గు లారీల రాకపోకల మూలంగా దుమ్మూధూళి ఇండ్లను కమ్మేస్తుందని, వివిధ శ్వాసకోశ సంబంధ వ్యాధులు తమను ఇబ్బంది పెడుతున్నాయని, రోడ్డుపైకి రావాలంటేనే భయంగా ఉందని, బ్లాస్టింగ్ తీవ్రత పెరుగుతుందని, తాము నివాసముంటున్న ఇండ్లు శిధిలావస్థకు చేరుకుంటున్నాయని, మరమ్మత్తులకు సింగరేణి అడ్డుచెబుతుందని గ్రామస్తులు గొంతెత్తుతున్న అంశాలు సింగరేణి కొట్టిపారేస్తుంది. గతంలోనూ లారీల రాకపోకలున్నప్పటికీ ఇటీవల గోదావరి ఇసుకరీచ్‌ల నుంచి వస్తున్న లారీల సంఖ్య కొద్దిపాటి ఇబ్బందులు కలగజేస్తున్నందున జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్య తీసుకెళ్లామని సింగరేణి చెబుతుంది. తుదిగా బొగ్గు లారీల రవాణాకు కూడా ప్రత్యామ్నాయ మార్గాలేవీ అన్వేషించాల్సిన అవసరం లేదని రాజుపేట మీదుగానే తమ కార్యకలాపాలు కొనసాగుతాయని విధానాన్ని స్పష్టంచేసింది. ఇదంతా సింగరేణి తీరును స్పష్టంచేస్తుండగా రాష్ట్రప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఓ బృహత్తర పథకం ఈ గ్రామానికి అత్యంత అవసరమైనప్పటికీ ఇదే సింగరేణి సంస్థ ఆ పథకం అమలును అధికారికంగానే అడ్డుకోబోతుంది. దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుకున్నారన్న సామెత రాజుపేట లబ్ధిదారులకు నిరాశమిగిల్చబోతుంది.

## నిలకడగా గోదావరి ప్రవాహం

### (మొదటి పేజీ తరువాయి..)

ప్రవాహం సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. అయితే అర్ధరాత్రి నుంచి నేడు సాయంత్రం వరకు క్రమంగా గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ తరువాత మరో రెండు, మూడు రోజుల అనంతరం వాతావరణ మార్పుల దృష్ట్యా వర్షాలు అధికంగా పడితే మరలా గోదావరి పెరిగే అవకాశం ఉందని తెలుపుతున్నారు. కాగా ఈ వారం రోజులు గోదావరి ప్రమాదపు స్థాయిలో ప్రవహిస్తుండడంతో అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటున్నారు. ముంపు ప్రాంతాల్లో సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ, తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించి వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు పలు సూచనలు చేస్తున్నారు. అదేవిధంగా కరకట్ట వెంబడి, గోదావరి ప్రవాహించే ప్రదేశాల సమీపంలో ప్రజలు, పర్యాటకులు రాకుండా ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, పట్టణ సీఐ ఎం.నాగరాజు పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. విఘ్నేశ్వర నిమజ్జనాల దృష్ట్యా భక్తులు ఎవ్వరూ గోదావరి వద్దకు వెళ్ళకుండా ప్రతినిత్యం గస్తీ కాస్తున్నారు.

## పోగుల యల్లయ్య మృతికి పెద్ది బాల నరసింహాగౌడ్ సంతాపం



**కట్టంగూర్,ఆగస్టు 31, ప్రభాతవార్త,** మండల కేంద్రానికి చెందిన పోగుల ఎల్లయ్య గౌడ్ గుండెపోటుతో మృతిచెందడంతో పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహా గౌడ్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య గౌడ్ మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వారిలో నకిరేకల్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహాగౌడ్, పోగుల అంజయ్యగౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, అయితగోని సైదులు గౌడ్, పోగుల సైదులు గౌడ్, యర్కల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల, పట్టణ నూతన కమిటీల ఎన్నిక



**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం, నార్కట్పల్లి పట్టణ శాఖ మరియు మండల శాఖ నూతన కమిటీల ఎన్నిక ఆదివారము మధ్యాహ్నం స్థానిక జి. ఎస్. ఆర్. ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి మన హక్కులను సాధించుట కొరకు, ఐక్యత కొరకు సంఘం పటిష్ఠత చాలా అవసరమని అన్నారు. అనంతరం పట్టణ శాఖ, మండల శాఖ ఎన్నికలు జరిగినాయి. నూతన పట్టణ అధ్యక్షులుగా రాధారపు దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా మిడిదొడ్డి నాగరాజు, పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా నిమ్మనగోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా మాసంపల్లి సైదులు, 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధరి వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవ సలహాదారులు నిమ్మనగోటి లింగయ్య, జిల్లా నాయకులు తాడూరు చంద్రం, కంభంపాటి సతీష్, రాధారపు రమేష్, బొడ్డుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31** గణపతి నవరాత్రి ఉత్సవాలను మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం మండలం లోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు, కాలనీల లో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మరియు సన్ షైన్ కాలనీ ప్రెసిడెంట్ కొప్పురామ్, నక్షత్ర టవర్స్ మరియు శివ సాయి టవర్స్ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి హోమం, భక్తులకు అన్నప్రసాద వితరణ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31**

శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నార్కట్పల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో స్థానిక వాసవి భవన్లో ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహింపబడుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం గణనాధుని సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం శ్రీ లక్ష్మీ గణపతి హోమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకుల వేద మంత్రాలు మధ్య శాస్త్రోక్తంగా హోమం జరిగింది. గణపతి పూజ, నవగ్రహారాధన, శ్రీ లక్ష్మీ గణపతి హోమం కార్యక్రమాలను అర్చకులు గుండెపుడి జానకిరామ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్వామివారి సన్నిధిలో ఆర్యవైశ్యులంతా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉత్సవాలను ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు. ఆర్యవైశ్యులు దాతలుగా ముందుకు వచ్చి ప్రతిరోజు సాయంత్రం అల్పాహారం కూడా ఏర్పాటుచేసి భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొని అక్కడే భోజనం చేసి వెళ్లేలా వారు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆదివారం స్థానిక వ్యాపారవేత్త నల్లగొండ రాంబాబు శిల్ప ల పెళ్లిరోజు సందర్భంగా ఆర్యవైశ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు బిక్ష కంటి శ్రీకాంత్ పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ గౌరవాధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య,మాజీ మండల అధ్యక్షుడు పాల్వాయి భాస్కరరావు, అన్నదాతలు పసునూరి పాండురంగయ్య భాగ్యమ్మ, బిల్లకంటి శ్రీకాంత్ గీత, తడకమళ్ల రాంబాబు జ్యోతి, శ్రీ వాసవి నిత్యాన్నదాన సత్రం వృద్ధాశ్రమం ట్రస్ట్ నిర్వాహకులు రంగా శేఖర్, మీలా సోమయ్య, శ్రీ శ్రీ వారి జాల వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు,ఆర్యవైశ్య మహాసభ వివిధ కమిటీల సభ్యులు, మండల పట్టణ ఆర్యవైశ్యులు,స్థానిక నాయకులు, మహిళా కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి

**చిట్యాల రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**

వెలిమినేడు-పిట్టంపల్లి మీదుగా చిన్నకాపర్తి గ్రామానికి వెళ్ళే రహదారి గుంటలు పడి ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నందున వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, మెట్టు నర్సింహ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా ఆదివారం మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల ఇండ్లమీదుగా 11 కేవీ కరెంటు వైర్లు పోవడం ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వెలిమినేడు 65వ జాతీయ రహదారిపై డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వ్యాపించి చిరు వ్యాపారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరగనున్న



సిపిఎం ధర్నాలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెట్టు పరమేష్, పంది నరేష్, మెట్టు చంద్రయ్య, మల్లేష్, బాతరాజు నర్సింహ, జక్కలి సతీష్, నాతి వెంకట్రామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, లింగస్వామి, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా దేవరపల్లి జాతీయ రహదారి

**మరమ్మత్తులు చేయమని ఎన్‌హెచ్ పిడికి లేక రాశాం... ఎంపిడిఓ**

**సింగిల్ టెండర్ వల్ల పనుల్లో జాప్యం... ఎన్‌హెచ్ ఏఈ జి.కిరణ్**

*తల్లాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త*

తల్లాడ నుండి దేవరపల్లి వెళ్ళే జాతీయ రహదారి ప్రమాదకరంగా మారింది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తల్లాడ నుండి దేవరపల్లికి, రాజమండ్రి నుండి ఖమ్మం వైపు వెళ్ళుండగా, తల్లాడ రింగ్ రోడ్డుకు ఐదు మీటర్ల దూరంలో పెద్ద గుంతలు పడి, వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాలపై వెళ్ళే వారు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఏ మాత్రంగా అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలు గాలి కలిసిపోయినట్లే. దీనికి తోడు భారీ వాహనాలు ఈ రోడ్డు గుండానే వెళ్తుండటం, గుంతలు పడి, వర్షాలకు నీరు నిలిచిపోవడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే వారి పరిస్థితి దయనీయంగా మారింది. జాతీయ రహదారి కావడంతో రోడ్లు, భవనాల శాఖ, పంచాయితీ రాజ్ అధికారులు తమకేమి సంబంధం లేదని చేతులెత్తేశారు. దీనికి తోడు రెండు శాఖల వద్ద నిధులు లేకపోయినా తమకు సంబంధం లేదని ఏంచెక్కా తప్పించుకుంటున్నారు. నిత్యం ఈ రోడ్డు నుండే మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వెళుతున్నా పట్టించుకున్నా దాఖలాలు లేవనే చెప్పాలి. ఎందుకంటే ఎన్‌హెచ్ అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదని తెలిసి, పట్టించుకోవడం లేదా లేక వారి వద్ద కూడా నిధులు లేవని చెప్పి పట్టించుకోవడం లేదా.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆదివారం ఉదయం ఎస్సై ఎన్. వెంకట కృష్ణ గుంతల వల్ల ప్రమాదాలు జరిగితే తనకు కూడా ఇబ్బంది అని




తెలిసి పంచాయితీ ట్రాక్టర్లతో సన్న కంకరు తెప్పించి దగ్గరుండి గుంతలు పూడ్పించారు.

**నేషనల్ హైవే పిడికి లేఖ రాశాం.. ఎంపిడిఓ సురేష్‌బాబు**



తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో అధ్వాన్నంగా ఉన్న రోడ్డు పరిస్థితిపై నేషనల్ హైవే పిడికి లేఖ రాశానని ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు తెలిపారు. సోమవారం మండల విపత్తుల నివారణ కమిటి చైర్మన్ అయిన తహశీల్దార్ రోడ్డు పరిస్థితిని చూసి సోమవారం హాజరు కావాలని ఆదేశించారని గుర్తు చేశారు. వరంగల్ నుండి దేవరపల్లి నేషనల్ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని, అధికారులు చెబుతున్నా ఈ గుంతలు మాత్రం పూడ్చటం లేదని వాపోయారు. తమ పరిధిలో కూడా నిధులు లేకపోవడంతో ఏం చేయలేకపోతున్నామని ప్రజల ఇబ్బందులను గమనించి, నేషనల్ హైవే అధికారులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు.

**సింగిల్ టెండర్ వలన పని నిలిచిపోయింది... ఎన్‌హెచ్ ఏఈ జి.కిరణ్ వెల్లడి**



తల్లాడ రింగ్ రోడ్డు మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు పంపగా సింగిల్ టెండర్ రావడం తో ఉన్నతాధికారులు టెండర్ ప్రక్రియ నిలిపివేశారని ఎన్‌హెచ్ ఏఈ జి.కిరణ్ తెలిపారు. ఇటీవల తాను పైప్‌లైన్ ద్వారా నీటిని తొలగించడం కోసం జేసిబితో పనులు చేపట్టగా ట్రాఫిక్ జామ్ అయే పరిస్థితి నెలకొనడంతో పనులు నిలిపివేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే కొత్త అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని, దీనికి తోడు ఖమ్మం నుంచి తల్లాడ వరకు రోడ్డు మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయని, త్వరలోనే దీన్ని కూడా పూర్తిచేస్తామని ఓ ప్రశ్నకు సమాధానంగా ఎన్‌హెచ్ ఏఈ జి.కిరణ్ వెల్లడించారు.

## గణనాధునికి ఘనంగా పూజలు. అన్నదాన కార్యక్రమం

*మోటకొండూర్ ఆగస్టు 31 ప్రభాతవా*

మోటకుదూర్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మోటకొం దూర్ మండల కేంద్రంలోని హను మాన్ దేవాలయం ఆవరణలో హన్ మాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు విగ్రహ దాతలు జూకంటి లక్ష్మి మధు దంప తులు.కుటుంబసభ్యు లు సాయంకాలం ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్య క్రమం నిర్వహిం చారు ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై అశోక్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భూమండల శ్రీనివాస్, హనుమాన్ యూత్ సభ్యులు,భూమండ్ల శ్రీనివాస్ , హన్ మాన్ యూత్ భక్తులు బాల్ల నరసింహ, భూమండ్ల నాగరాజు, బుగ్గ మహేష్, బాల సిద్ధులు, ఆలేటి



ఉమేష్, నాగరాజు, శ్రీశైలం, బాల రాజు, పరుశురాములు,కాలనీ వాసులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కోదాడలో ఏ టి ఎస్ సెంటర్ ఏర్పాటుకు కృషి

*కోదాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త:*

కోదాడలో ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని పలువురు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో సూర్యాపేట ఆర్టీవో గా పనిచేస్తూ వరంగల్ డిటిసిగా పదోన్నతి పై వెళ్తున్న సురేష్ రెడ్డికి కోదాడ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన అభినందన, సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కోదాడలో పనిచేయడం తమ పూర్వజన్మ సుకృతమని, ఇక్కడి ప్రజలందరి ఆదరాభిమానాలు మరిచిపోలేనివి అన్నారు. రవాణారంగం దేశానికి వెన్నుముక లాంటిదని, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని వ్యాపారంలో నష్టం వచ్చినా సమాజానికి సేవ చేయాలనే



దృక్పథంతో లారీ యజమానులు సమాజానికి సేవ చేస్తున్నారన్నారు. ఇబ్బందుల్లో ఉన్న లారీ యజమానులకు చట్ట పరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కొన్ని సందర్భాల్లో లారీ డ్రైవర్ల తప్పులేకున్నా శిక్ష పడుతుందని, రానున్న రోజుల్లో ప్రమాదాల్లో ఎవరి తప్పు ఉంటే వారికే శిక్ష పడేవిధంగా కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత రవాణా శాఖ అధికారుల సంఘం గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్పి శ్రీనివాస్ రెడ్డి, డి టి సి వాణి, కామారెడ్డి డి టి ఓ శ్రీనివాసరెడ్డి, ఆర్టీవో రవికుమార్, సూర్యాపేట డి టి వో జయప్రకాష్, రిటైర్డ్ ఎం వి ఐ సుభాష్, ఎంవిఐలు జిలానీ,శ్రీనివాస్, కొండయ్య, కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, సెక్రటరీ యలమందల నరసయ్య, ఆవుల రామారావు, గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, కోదాడ మాజీ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, విలాసకవి నరసరాజు, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## నూతనకల్ గ్రామంలో అన్నదానం

*తల్లాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త*



మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయంలో వినాయక ఉత్సవాల సందర్భంగా ఆదివారం





గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల వద్ద తూము సోదరులు కుటుంబ సమేతంగా పాల్గొని, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు వెంకటయ్య, నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, కళ్యాణపు పెద్ద సత్యం, చెరుకూరి గోపాలరావు, చేదే వెంకన్న, విలాసారపు రాములు, గుర్రం రామారావు, నాయుడు చిన్న అప్పారావు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

*తల్లాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త*

ప్రధాని మోడీ మాతృమూర్తిని బీహార్ ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధి దుర్భాషలు ఆడిన తీరును ఖండిస్తూ రాహుల్ గాంధి వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో రాహుల్ గాంధి దిష్టిబొమ్మను దగ్ధం చేసే క్రమంలో ఆదివారం ఎస్సై ఎన్. వెంకట కృష్ణ ఆధ్వర్యంలో బిజెపి మండల, జిల్లా నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా నాగులు, రాయల రమేష్, పెరిక కిరణ్, సంగీతం సాయిచంద్, పులి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## తొలి పూజలు నీకే గణపయ్య

*మోటకొండూర్ ఆగస్టు 31 ప్రభాత వా*

మోటకొండూర్‌లో గణేష్ ని నవరాత్రి ఉత్సవాలలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి సిరబోయిన కోళ మల్లేష్ యాదవ్ కుటుంబ సభ్యులు ఆదివారం వేదపండితులు మణికంఠ శర్మ చే ఘనంగా పూజలు నిర్వహించారు తొలి పూజలు అందుకునే దేవుడు వినాయకుడు అందుకే విఘ్నాలను తొలగించి చల్లగా చూడాలని ప్రతి ఏడాది ఆయన విగ్రహాలను వాడ వాడలా ప్రతిష్ఠించి నవరాత్రి పూజలు చేసి నిమజ్జనం చేస్తుంటారు మండపాల లో కొలువైన గణపయ్యలకు పూలు పండ్లు ఆకులతో ఘనంగా పూజలు నిర్వహిస్తుంటారు గణేశుడికి సమర్పించే ప్రతిదానికి ఒక అర్థం చేసే ప్రతి పూజకు ఒక పరమార్ధం ఉంటుందని అన్నారు మండల ప్రజలు పాడి, పం టలతో సుఖసంతోషాలతో ఉండా లని అన్నారు విగ్రహ దాతలు దేవ రకొండ ఉమారాణి కృష్ణ చారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం లో మల్ల లోకేష్ , మల్ల రాకేష్, మల్ల వినోద్, సాయి, నారి నవీన్, మార్గం ఉదయ్, నందాల నితిన్, బొక్క చందు కాలనీవాసులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ వర్గాల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 31, ప్రభాత వార్త :*

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీ వర్గ పక్షపాతిగా నిరూపించుకుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. రాష్ట్ర జనాభా ప్రతిపాదిక ప్రకారం రాజకీయంగా, ఉద్యోగ, విద్య విషయాలలో రిజర్వేషన్లు ఉండాలని ఎన్నో సంవత్సరాల నుంచి పోరాడి కోరుతున్న బిసి వర్గాలకు కాంగ్రెస్ పార్టీ కులగణ న చేసి, రిజర్వేషన్ల ను అమలు చేయడం బీసీ వర్గాలకు సామా జిక న్యాయాన్ని అందించినట్లు అవుతుంది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా అసెంబ్లీలో తీర్మానం చేయటం హర్షించ దగ్గ విషయం అన్నారు.

## నూతన రామాలయ ఈవోను కలిసిన బీజేపీ నేతలు



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.దామోదర్‌రావును భద్రాచలం పట్టణ బీజేపీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ముందుగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. దేవస్థాన అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో దామోదర్‌ను తన మార్క్‌ను చాటుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముసలమడుగు గ్రామ సమస్యలు పరిష్కరించాలి



*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న ముసలమడుగు గ్రామం లో నెలకొని ఉన్న పలు ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ కోర్స చిలకమ్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ముసలమడుగు గ్రామంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కొమరం వారి గుంపుకు సరైన రహదారి లేదని అలాగే గ్రామంలో ఉన్న జిపిఎస్ పాఠశాల లో వర్షం వస్తే మీరు నిలవండి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కొమరం వారు గుంపులో బోరు రిపేరుకు వచ్చి నీటి సమస్యను అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్నారని తక్షణమే గ్రామంలో నెలకొని ఉన్న పలు సమస్యలను అధికారులు పరిష్కరించాలని వారు డిమాండ్ ఈ కార్యక్రమంలో అపార్టీ నాయకులు వాగే ఖాదర్ బాబు కొండలరావు విజయ్ కుమార్ వాగే దాసు సుజాత సమ్మయ్య ధర్మయ్య పలువురు సిపిఎం పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ములకపాడు గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యం



*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు గ్రామానికి చెందిన సిద్ధి రవికుమార్ అనే వ్యక్తి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఆదివారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అదృశ్యమైన రవికుమార్ ఆగస్టు 26వ తేదీ సాయంత్రం ములకపాడు గ్రామానికి చెందిన తన స్నేహితుడు దాసరి ప్రశాంత్ ఇంటివద్ద భోజనం చేసి వెళ్ళాడని అప్పటినుండి అతని కనబడకుండా ఉన్నాడని చుట్టుపక్కల బంధువుల ఇళ్ల వద్ద కుటుంబ సభ్యులు గ్రామస్తులు వెతికిన రవికుమార్ ఆచూకీ దొరకలేదని అదృశ్యమైన రవికుమార్ కు అప్పుడప్పుడు ఫిట్స్ వస్తుందని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు దీంతో దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చర్లలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



*చర్ల ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ చర్ల మండలంలో ప్రధాన రహదారిపై ఆదివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని చర్ల మండల అధ్యక్షుడు నూపా రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నరేంద్ర మోడీ తల్లిని దూషించిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి అని, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను చర్ల అంబేద్కర్ సెంటర్లో దగ్ధం చేయడం జరిగింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు కేవలం నరేంద్ర మోడీ తల్లిని మాత్రమే కాదు ఇది అందరి తల్లుల్ని అవమానించినట్లేగా భావిస్తున్నారని, ఇది దేశంలో అందరు మహిళలనీ కించపరచడమేనని, రాహుల్ వ్యాఖ్యలు మహిళలకు పట్ల ఆయనకి ఉన్న గౌరవం తెలియజేస్తుందని, రాజకీయంగా మోడీని ఎదుర్కొనలేక చౌకబారు వ్యాఖ్యలు మోడీ తల్లిని దూషించే నీచ స్థాయికి దిగజారిన రాహుల్ గాంధీ తక్షణమే మోడీకి, మహిళలకి క్షమాపణ చెప్పాలని, లేని యెడల మహిళలు ఎక్కడ రాహుల్ గాంధీని దేశంలో తిరగనివ్వరని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాన్ని ఎండగడతామని, రాహుల్ క్షమాపణ చెప్పేవరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గునురి రమణ, ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు గంజి వెంకట్రావు, కార్యదర్శులు కుప్ప మాధవరావు, ముత్తారపు శ్రీనివాస్ చారి, చింతూరి విశ్వనాథం, ప్రవీణ్, సంతోష్, బాబి, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా మరోమారు కాళ్లూరు



*చంద్రుగొండ, ప్రభాతవార్త:*

చంద్రుగొండ జూలూరుపాడు అన్నపురెడ్డిపల్లి మండలాల రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షునిగా కాళ్లూరి సుధాకర్ రావు మరోమారు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం చంద్రుగొండలో రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నిక నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా కాళ్లూరి సుధాకర్ రావుతో పాటు కార్యదర్శులు ఎస్సార్ కృష్ణమాచారి, కోశాధికారిగా ఎస్కే మస్తాన్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా జి బూదయ్య, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు మహిళా వైస్ ప్రెసిడెంట్గా బి సామ్రాజ్యం జాయింట్ సెక్రటరీగా బిఎస్ఆర్ ఆంజనేయులు శాస్త్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి నరసమ్మ పబ్లిసిటీ సెక్రటరీగా పీవీ సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళ్లూరి సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారికి రావాల్సి న డిఎ, పిఆర్సీలు పెండింగ్లో ఉన్న వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం ఎన్నికైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెస్లీ, రామకృష్ణ చారి, ఎం మోహన్ రావు,ఆనంద్ కుమార్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల వెలుగులోకి తీసుకొచ్చే విలేకరులకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలి

**చంద్రుగొండ, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న విలేకరులకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు మంజూరు చేసి ఇల్లు కట్టించి ఇవ్వాలని కెవిపిఎస్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాయి రాజ, జిల్లా కమిటీ సభ్యుడు మిరియాల మోహన్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ . ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.




## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్



*భద్రాచలం,ప్రభాతవార్త :*

సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## కామ్రేడ్ పివి రావు మృతి కార్మిక వర్గానికి తీరని లోటు-సిపిఎం



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

కామ్రేడ్ పగిడిపల్లి వెంకట్రావు (పీవీ రావు) ఆకస్మిక మృతి కార్మిక వర్గానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి అన్నారు. సిపిఎం పట్టణ నాయకులు పి.వి.రావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సా రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ పివి రావు కార్మిక వర్గ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని ప్రధానంగా భద్రాచలం డిపోలో ఎస్. డబ్ల్యూ. ఎఫ్ (సిఐటియు) ని బలోపేతం చేయడంలో కృషి చేశారని అన్నారు. పివి రావు భద్రాచలం ఆర్టీసీ డిపోలో సుదీర్ఘ కాలం పాటు ఎస్.డబ్ల్యూ. ఎఫ్ యూనియన్ నాయకులుగా పనిచేశారని అన్నారు. రిటైర్డ్ అయిన తరువాత కూడా పీ.వీ.రావు కార్మికుల సమస్యలపై కృషి చేశారని గుర్తు చేశారు. కామ్రేడ్ పివి రావు మృతి కార్మిక వర్గానికి, కుటుంబానికి తీరని లోటని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, ఎస్డబ్ల్యూఎఫ్ సీనియర్ నాయకులు ఎన్.వి.ఎస్.నారాయణ, ముత్తయ్య, మురళీకృష్ణ, ప్రతాప్, ఇతర ఆర్టీసీ సిఐటి ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు ఉన్నారు.

## పైడిపల్లి వెంకట్రావుకు ఆల్‌పెన్షనర్స్ ఘననివాళి



*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం సంఘ సభ్యుడు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి అయినా పైడిపల్లి వెంకటరావు మరణించినందున ఆదివారం ఆల్‌పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు స్వగృహానికి వెళ్లి వారి భౌతిక దేహానికి పూలదండలు వేసి పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎం.వి.ఎస్.నారాయణ, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి, గౌరవ సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు, సంగం డివిజన్ ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, డివిజన్ ఉపాధ్యక్షులు ఎస్.రాజబాబు, టీ.శివప్రసాద్, ఆర్టీసీ ఆల్ పెన్షనర్స్ నాయకులు ముత్తయ్య, డి.ఎస్.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమదోపిడీకి రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన కారణం

### - సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్

కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



కొత్తగూడెం బీఎంఎస్ భవనంలో ఆదివారం సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కార్పొరేట్ ఏరియా కార్యదర్శి రాకేష్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎబికెఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు పి. మాధవ నాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టి.ఎస్. పవన్ కుమార్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జి.వి. కృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల సవరణ జరగకపోవడం వలన సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమదోపిడీకి రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన కారణమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కనీస వేతన సవరణ చేయలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా కనీస వేతన చట్టంలో ఎలాంటి మార్పులు చేయకపోవడం వలన కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల చట్టాన్ని తక్షణమే సవరించి కాంట్రాక్ట్ కార్మికులకు తగిన జీతభత్యాలు, బోనస్, వైద్య సౌకర్యాలు, పెన్షన్, తదితర



హక్కులను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాల ప్రకారం రోజువారీ హన్సిక్ కార్మికులకు ..1283 చెల్లిస్తుంటే, సింగరేణిలో మాత్రం కేవలం ..580 మాత్రమే చెల్లించడం అత్యంత అన్యాయమని అన్నారు. కనీసం ..25,000 నెలవారీ జీతం ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బోనస్, వైద్య సదుపాయాలు, నివాస క్వార్టర్లు సౌకర్యం, సామాజిక భద్రత వంటి హక్కులు కూడా తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 12న సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు జరగబోయే మహాధర్నాను జయప్రదం చేయాలని అన్ని కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షురాలు తోటి నిర్మల, ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు రాకేష్, గణపతి, రాజశేఖర్, శేష సాయి, నవీన్, రాంప్రసాద్, రఘు, సురేష్, నాగవల్లి రాజేష్, కృష్ణ, మాధురి, మానస, వెంకటరమణ, సుమ, కనకలక్ష్మి, గాయత్రి, నాగమణి, జయ, కళ్యాణి, ప్రవళిక, అశ్విని, నాహిద్ రాము, శేఖర్, రాజు, పాష, విజయ్, రాజశేఖర్, సంతోషి పాల్గొన్నారు.



## పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ ఆవిష్కరణ...

### - నేడు మహా బైక్ ర్యాలీ

కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:

రాష్ట్ర టీజీఈజేఏసీ పిలుపుమేరకు సెప్టెంబర్ 1న అన్ని జిల్లాల్లో జరిగే పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెన్షన్ విద్రోహ దినం జరుపుతున్నట్లు టీజీఈజేఏసీ భద్రాద్రి జిల్లా చైర్మన్ రామారావు, సెక్రటరీ జనరల్ సంగం వెంకట పుల్లయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1న పాల్వంచ బస్టాండు నుండి కలెక్టరేట్ సముదాయం వరకు భద్రాద్రి జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులతో మహా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ తర్వాత కలెక్టరేట్ సముదాయంలో సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చెప్పారు. పెన్షన్ విద్రోహ దినానికి సంబంధించిన పోస్టర్ ను భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ సముదాయంలో గిబినిరితిది భద్రాద్రి జిల్లా భాగస్వామి పక్ష యూనియన్ల ప్రతినిధులందరూ లందరూ కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టీజేఏసీ చైర్మన్ అమరనేని రామారావు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.. అలాగే ఉద్యోగ ఉపాధ్యాయుల డిమాండ్లన్నింటినీ నెరవేర్చే వరకు టీ జి ఈ జేఏసీ



ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ ప్రకటించడం జరిగిందని.. కార్యచరణలో భాగంగా సెప్టెంబర్ 1న సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పెన్షన్ విద్రోహ దినము జరుపుతున్నట్లు అలాగే సెప్టెంబర్ 8 నుండి అన్ని జిల్లాల్లో బస్సు యాత్రలు అక్టోబర్ 12 వ తారీఖున చలో హైదరాబాదు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి జి జేఏసీ సెక్రటరీ జనరల్ సంగం వెంకట పుల్లయ్య గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం రోజు జరిపే మహా ర్యాలీ లో భద్రాద్రి జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీజీ ఈ జెఎసి భాగస్వామ్య పక్షాలైన టీఎన్జీవో, టీజీవో, టీఎస్‌యూటీఎఫ్, పీఆర్‌టీయూ టీఎస్, పీఆర్‌టీయూ టీజీ, టీఎస్ టీటీఎఫ్, ఫోర్త్ గ్రేడ్ల ఎంప్లాయిస్ సంఘం, డ్రైవర్ల సంఘం, సీపీఎస్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాన్ని దర్శించుకున్న రజాక్

రుద్రంపూర్, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



సింగరేణి కార్మిక ప్రాంతమైన కొత్తగూడెం, గౌతమ్ పూర్, ఇంక్లైన్ కాలనీలలో ఉన్న గణేష్ మండపాలను ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు గణేష్ మండపాలను సందర్శించిన ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్



ప్రెసిడెంట్ ఎండి రజాక్, గణేష్ మండపాలను సందర్శించి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... ఆ విఘ్న వినాయకుడి ఆశీస్సులతో కార్మికులందరూ, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో, ప్రశాంత జీవనం సాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాలనీలో ఉన్న మహిళలు, భక్తులు, నాయకులు కార్యకర్తలు ఉద్యోగులు, మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగింది, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహక సోదరులకు అభినందించడం జరిగింది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 - ప్రభాతవార్త:

కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకు 26వేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే ఐ ఎఫ్ టి యు సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె సీతారామయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెం ఐఎఫ్టియు కార్యాలయంలో సదస్సు ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్మికులకు ఉద్యోగ, ఉపాధి భద్రత, పని స్థలాల్లో రక్షణ, సమానపనికి సమాన వేతనం, 8గంటల పని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులతో పాటు ఆశ, అంగన్వాడి మిడ్ డే మీల్స్, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని ఆయన విమర్శించరు. ఈ సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సదస్సుకు వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మోత్కూరి మల్లికార్జున రావు, ఎన్ సంజీవ్, శరత్, అవినాష్, రాధ ,కృష్ణ, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ పోరాటానికి ఘన విజయం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 - ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో జూలై 23 నుంచి సెప్టెంబర్ 17 వరకు అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) చేపట్టిన ఆందోళనల ఫలితంగా, కోల్ ఇండియా కాంట్రాక్ట్ కార్మికుల కోసం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నట్లు బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారని, బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ వెల్లడించారు. జూలై 31, 2025న జరిగిన 481వ కోల్ ఇండియా బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో, చట్టబద్ధమైన నిబంధనలు, ఇప్పటికే ఉన్న ప్రయోజనాలతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు క్రింది అదనపు లాభాలు కల్పించేందుకు ఆమోదం లభించింది. కోల్ ఇండియా బోర్డు తీసుకున్న ముఖ్య నిర్ణయాలను తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహ నకాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేక శిబిరాల ద్వారా కింది బీమా పథకాలలో నమోదు చేయడానికి చర్యలు చేపడతారని, ప్రధాని జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాని సురక్ష బీమా యోజన, ఇండియా పోస్ట్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్, క్వార్టర్స్ / గృహ సౌకర్యంమూడు సంవత్సరాల లోపు కాంట్రాక్టులకు, అవసరమైతే కాంట్రాక్టర్ల కార్మికుల కోసం శిబిరాలు నిర్మించడానికి స్థలాన్ని సంస్థలు అందజేస్తాయి. మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాంట్రాక్టులకు మిగులు క్వార్టర్లను కోటెర్మినస్ ప్రాతిపదికన (కాంట్రాక్ట్ కాలవ్యవధి వరకు) లీజుపై ఇవ్వడానికి అనుమతి, నామమాత్రపు అద్దె మరియు కాషన్ డిపాజిట్ ఆధారంగా. సాధ్యమైన చోట ప్రస్తుత క్వార్టర్లను కాంట్రాక్టర్ల కార్మికులకు గృహ సౌకర్యంగా వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.

# అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న..

**- అన్నదాన కార్యక్రమంలో పాల్వంచ పట్టణ ఎస్సై సుమన్**

పాల్వంచ క్రైం, ఆగస్టు 31 – ప్రభాతవార్త:



అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని... ఆకలితో ఉన్న వారికి ఒక పూత అన్నం పెట్టడం నిజంగా అదృష్టం అని పాల్వంచ పట్టణ ఎస్సై సుమన్ అన్నారు. పాత పాల్వంచ మంగ బావి విధి లో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక మండపం



వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన మహా అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని అన్నదానం చేసారు. నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎస్సైని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అపరింతల సంతోష్, బొందిలి బాలాజీ,బండారి తేజ,మాదిరాజు సంతు, భూపతి షణ్ము, వరద బోయిన సాయి కృష్ణ, గట్టు ప్రసాద్, శ్రీకాంత్, ధర శివ అంబటి శివ,బండారి అర్జున్ రావు, బొడ్డు రమేష్, శి నాగభూషణం, బొందిలి వెంకట్ నారాయణ, బొందిలి కుమారస్వామి,తంగేళ్లపల్లి కోటి, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత పొనిశెట్టి వెంకటేశ్వర్లు ముందస్తు అరెస్ట్...

పాల్వంచ టౌన్, ఆగస్టు 31 – ప్రభాతవార్త:

దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన మాతృమూర్తిలపై బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ శ్రేణులు పాల్వంచ పట్టణంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించగా, ఆ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పాల్వంచ పోలీసులు ముందస్తు చర్యగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, అలాగే పార్టీ నేతలు ఎర్రగడ్డ కృష్ణంరాజు, సాగంటి వెంకటేష్ లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా అరెస్టైన అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..“నిత్యం ప్రజల కోసం కష్టపడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ గారిని కేవలం దేశ ప్రజలే కాకుండా ప్రపంచం మొత్తం మెచ్చుకుంటోంది. ఈ విషయం ఓర్చుకోలేని కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ మాత్రమే ప్రధాని



మోడీని, ఆయన తల్లిని విమర్శించడం దారుణం. మేము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం” అని అన్నారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలను సామాన్య ప్రజలు కూడా అసహనంగా చూస్తున్నారని, దేశ ప్రజలు వరుసగా మూడు సార్లు కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షం కుర్చీలో కూర్చోబెట్టినా ఆ పార్టీ నాయకుల తీరు మారలేదని, ఒక్కరోజు కూడా విశ్రాంతి లేకుండా ప్రజల కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న గొప్ప నాయకుడు మోడీ అని తెలిపారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్యూరిటీ యూనియన్ నూతన కమిటి ఎన్నిక

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 31 – ప్రభాతవార్త:

ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్తగూడెం కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్యూరిటీ గార్డ్ యూనియన్ లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. దీనికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.సోమన్న, రాష్ట్ర అధ్యక్షులు టి.సాంబయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.రాము, రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమేష్, ముఖ్య అతిథి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. కిరణ్ కుమార్ హాజరై కొత్త కమిటీల కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది..నూతనంగా ఏర్పాటైన కమిటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులుగా కే.సుబ్రహ్మణ్య చారి(సిఐటియు జిల్లా అధ్యక్షులు),



భద్రాద్రి.కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా సిహెచ్.లక్ష్మయ్య , కార్యదర్శి గా మాలోత్ రవీందర్, ఉపాధ్యక్షులుగా ఎస్.మహేశ్వరరావు మరియు రంజిత్, సహాయ కార్యదర్శులుగా నవీన్ మరియు శేఖర్, కోశాధికారిగా సిహెచ్.బాలాజీ మరియు ఈసీ మెంబర్లు ప్రకాష్, జానకిరామ్ ,శోభారాణి ,మునీర్ ఎన్నుకోవడం జరిగింది.. ఈ సభలో సెక్యూరిటీ గార్డ్స్ వారి జీతభత్యాలు, వారి సమస్యల గురించి చర్చించడం జరిగినది.

# గణేష్ మహిళా ఉత్సవ కమిటీని అభినందించిన లగడపాటి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 31 – ప్రభాతవార్త:

గణేష్ మహిళా ఉత్సవ కమిటీని అభినందించిన శ్రీనగర్ కాలనీ మాజీ ఉప సర్పంచ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లగడపాటి రమేష్‌చంద్ ప్రత్యేకంగా అభినందించారు. మండలంలోని శ్రీనగర్ కాలనీ అంగన్వాడి సెంటర్ వద్ద మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ మహిళలు ఐకమత్యంతో విజయవంతంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా ఉంటున్నారని, వీరికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మహిళా కమిటీ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక కార్యక్రమానికి నా సహాయ సహకారాలు



ఎల్లవేళలా ఉంటాయని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి శుభాశీస్సులతో మన గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని గ్రామ అభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రరజావాణి రద్దు

కొత్తగూడెం, ఆగస్టు 31 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున కొత్తగూడెం డివిజన్ భూ సమస్యలకు సంబంధించి కొత్తగూడెం ఆర్డిఓ ఆఫీస్ లో, మరియు భద్రాచలం డివిజన్ భూ సమస్యలు భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీసులో ప్రజలు తమ దరఖాస్తులు అందజేయాలని, వేరే ఇతర సమస్యలపై దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్ వర్డ్



సెక్షన్లో అందజేసి రసీదు పొందువచ్చని, వారు సంబంధిత అధికారులకు పంపిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ప్రజావాణి ఉండదని అని తెలిపారు.





# అన్నదానం ఎంతో పవిత్రమైనది...

**- గణేశునికి ఎంతో ప్రీతికరమైనది...**

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, ఆగస్టు 31 – ప్రభాతవార్త:



అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో పవిత్రమైనదని, ఆదిదేవుడు గణేశునికి ఎంతో ప్రీతికరమైనదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పాల్వంచలోని పలు మండపాల వద్ద ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పాలకోయ్య తండాలో, పాత పాల్వంచలో మైసమ్మతల్లి గుడి వద్ద, మంగబావి వీధిలో, హరిజన వాడ సాయి నగర్ లో, రజక వీధిలో, కేటీపీఎస్ ఏ కాలనీల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాలను కొత్వాల ప్రారంభించారు. ఆయా మండపాల వద్ద గణేశునికి పూజలు చేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని, భగవంతుని సాక్షాత్కారం లభిస్తుందన్నారు. నిత్యం భగవంతుని కొలిస్తే శుభం జరుగుతుందని కొత్వాల అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాలను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, అలెక్స్, మండపాల నిర్వాహకులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, చెరుకు అశోక్, వేణు, బొందిల బాలాజీ, అపరిచింతల సంతోష్, బండారు తేజ, గంగపురి శశి, పగిడిపెల్లి నాగేంద్రం, గంగపురి సతీష్, గౌరిశెట్టి గణేష్, గౌరిశెట్టి రంజిత్ కుమార్, జెల్ల ప్రన్నవ్ కాంత్, రాపెల్లి రాజేష్, నిమ్మల బ్రహ్మం, నిమ్మల మల్లిఖార్జున్, ఊటుకూరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# నేడు గణేష్ మంటపంలో అన్నదానం

చుంచుపల్లి, ఆగస్టు 31 – ప్రభాతవార్త:



మండలంలోని సర్వారం పంచాయతీ ఒడ్డుగూడెం తండాలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు భూక్యా శోభన్ తెలిపారు. ప్రతీ ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు ఒడ్డుగూడెం తండా కమిటీ మెంబర్లు బానోత్ రమేషన, శ్రీను, జుంకీలాల్, మోహన్, మోతీలాల్ అందరూ కలిసి భక్తులను ఆహ్వానించారు.

# కిలాడి కమ్యూనిస్టు (సిపిఎం) ఆగడాలను అడ్డుకోవాలి..

- రైతులను ప్రజలను ఇబ్బందులు గురి చేయడమే ఆయన లక్ష్యం..
- పార్టీని అడ్డుపెట్టుకొని మితిమీరుతున్న ఆగడాలు..
- గ్రామంలో సిపిఎం, మండలంలో టిఆర్ఎస్..

జిల్లాలో కాంగ్రెస్ నాయకులతో సంప్రదింపులు చేయడం ఆయన నైజం

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడైన కిలారి సురేష్ తన ధర్పాన్ని,గ్రామంలో తనకున్న వర్గాన్ని అడ్డుపెట్టుకొని ఆంధ్రాలో వ్యాపారం చేస్తూ సిపిఎం పార్టీని వారి అనుచర ఘనాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా సిపిఎం మండల కార్యదర్శి పదవి దక్కించుకొని గ్రామంలో తన మాట వినని వారిపై పలు అక్రమ కేసులు పెట్టడమే లక్ష్యంగా చేసుకున్నాడు . గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉండగా గ్రామంలో సిపిఎం గా చలామణి అవుతూ టిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోగా ఆ టిఆర్ఎస్ పార్టీకి చెందిన మధిర నియోజకవర్గ నేత లింగాల కమల్ రాజ్ తో ఇప్పటికీ నిత్య సంప్రదింపులు, కుట్రలు జరుపుతూ గ్రామంలో పలువురిపై కేసులు పెట్టించిన నైజం ఈ కిలాడి సురేష్ ది. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన చేసిన ఆగడాలు అన్ని ఇన్ని కావు. గత ప్రభుత్వంలో మా గ్రామానికి చెందిన సంపసాల రామారావు పట్టా భూమిలో పంట కాలువ లేకపోయినా ఆనాటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని ఎన్ఎస్పి అధికారులను బెదిరించి అతనిపై సెక్షన్ 447, 427, 506 రెడ్ విత్ కేసులు పెట్టించి పి డి పి పి అనే చట్టాన్ని ఆనాటి అధికారాన్ని అడ్డుపెట్టుకొని అతన్ని నాలుగు సంవత్సరాలుగా కొత్తగూడెం కోర్టుకు తిప్పుతున్న చరిత్ర కిలారి సురేష్ మరియు టిఆర్ఎస్ నాయకులది. అదే కిలారి సురేష్ ఈనాడు అధికారాన్ని అడ్డు పెట్టుకొని గ్రామ కాంగ్రెస్ నాయకుడైన ఎర్రం శెట్టి సుబ్బారావు కేసులు పెడుతున్నాడని అనడం దౌర్భాగ్యం. ఇదే ఎర్రం శెట్టి సుబ్బారావు పై అనేక అక్రమ కేసులు ఆయన తన సొంత పొలంలోకి వెళితే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టిన చరిత్ర ఇదే సిపిఎం గా పేరు చెప్పుకునే కిలాడి సురేష్ మరియు టిఆర్ఎస్ నాయకులది. కిలారి సురేష్ ఏ పార్టీ కి చెందిన వ్యక్తి అనే విషయాన్ని మా గ్రామ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. గ్రామంలో సిపిఎం పార్టీ పేరు చెబుతూ టిఆర్ఎస్ నాయకుల ఇళ్లల్లో కూర్చొని సంప్రదింపులు జరుపుతూ జిల్లా స్థాయికి వచ్చేసరికి ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీకి చెందిన నాయకులతో తన సొంత పని పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్చలు జరిపిన చరిత్ర ఈయనది. ఇటీవల ఎన్నో ఏళ్లుగా మా గ్రామ ప్రజల కల అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా గ్రామం నుండి నాగులవంచ వరకు మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో బీటీ రోడ్డు నిర్మిస్తుండగా దానికి కూడా అడ్డుపడే కుటిల రాజకీయం అతనిది. అభివృద్ధిలో భాగస్వామ్యమైన కొందరిపై అబండాలు, ఆరోపణలు చేయడం అంతిమంగా టిఆర్ఎస్ పార్టీకి లబ్ధిచే కోరడమే గ్రామస్థాయిలో ఆయన లక్ష్యం. అందులో భాగంగానే రోడ్డు పనులను అడ్డుకునేందుకు కొందరు రైతులు ఆయన అనుకూలమైన వ్యక్తులతోటి జెసిబిని ఏర్పాటు చేసి ప్రభుత్వ పనులను ఆటంకపరిచే విధంగా రోడ్డుకు కందకం తవ్వి కాంగ్రెస్ పార్టీకి చెందిన దారగాని నారాయణ పొలంలోకి వర్షపు నీటిని మళ్లించాడు. ఇందులో కూడా రాజకీయ కుట్రను అమలు చేశాడు. ఇలా ఒకటేమిటి ఆయన సొంత పంచాయతీని కూడా సొంత పార్టీ జిల్లా నాయకులను, మండల నాయకులను తప్పుదోవ పట్టించి పార్టీకి అంటగట్టి సమస్య సరిదిద్దుకునేందుకు ప్రయత్నాలు చేయడం ఆయన నైజాం. విలేకరుల సమావేశంలో రైతులు సంపసాల రామారావు, ధారగాని నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్ స్టడీ సర్కిల్లో పాఠం బోధిస్తున్న పొన్నం

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసులో ఆదివారం స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు సీతారాం ఏచూరి సంస్మరణం మరియు గణపతి నవరాత్రి ఉత్సవాల సంబంధించిన పాఠాన్ని బోధించారు. భారత దేశంలోని ప్రతి కమ్యూనిస్టు హృదయాలలో నిలిచిన మేధావి, తత్వవేత్త, ఉద్యమాల కెరటం, కమ్యూనిస్టు సమాజాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి దిక్సూచి లాంటివాడు సీతారాం ఏచూరి అని ఆయన మన నుంచి భౌతికంగా దూరమైన ఆయన ఆశయాలు ప్రతి కమ్యూనిస్టుకి మార్గదర్శకాలని, జాతీయ కార్యదర్శిగా ఉంటూ సెప్టెంబర్ 12 2024న మరణించారని ఏచూరి గారు చేసిన ఉద్యమాల గురించి వివరించారు. గణపతి బప్పా మోరియా అనే పేరు గణపతికి ఎలా వచ్చిందో తెలియజేశారు. ఈ స్టడీ సర్కిల్లో పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, జిల్లా రాజకీయ విద్య విభాగం నాయకులు పల్లా కొండలరావు,మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత, గుగులోతు నరేష్, కూచిపూడి మురళి, పిల్లలమర్రి వెంకట అప్పారావు పార్టీ నాయకులు చలమల హరికిషన్ రావు, బొప్పాల రమేష్, బూర్గుల అప్పచారి, గండు సైదులు, చేపూరి వెంకటేశ్వర్లు, బోయినపల్లి వీరబాబు, బోయినపల్లి పున్నయ్య, కుక్కల కోటేశ్వరరావు,



ఎస్.కె షీలార్, ఉప్పర శ్రీను, ఏసుపోగు బాబు, పెద్దప్రోలు కోటేశ్వరరావు, పెద్ద రామారావు, బిల్లా విశ్వనాథం, కోటపర్తి నాగేశ్వరరావు, చెరుకుపల్లి బాబు, వై.కృష్ణ హాజరయ్యారు.



# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ

- బహిరంగంగా క్షమాపణ వెంటనే చెప్పాలి అంటూ
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ
- మండల నాయకులు డిమాండ్

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తాళ్లూరు మోనిక ఆధ్వర్యంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం ఆదివారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం టైగర్ మాజీ జిల్లా అధ్యక్షులు



మరియు రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అడ్డుకున్నారు అనంతరం రోడ్డుపై బైఠాయించిన బిజెపి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ ని, నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు , మర్సకట్ల స్వర్ణాకర్, పాపట్ల రమేష్ , బోనకల్ మండలానికి చెందిన నాయకులు తాళ్లూరు సురేష్ కాలసాని పరశురాం, మరిదు పరశురాముడు, బంధం నాగేశ్వరావు, దొంతు బోయిన సురేష్, వజ్రాల మల్లాచారి , బెజవాడ నాగ శివాజీ, బల్లెపోగు నరేష్, తాళ్లూరు కిషోర్, ప్రవీణ్,లను మరియు కార్యకర్తల ను అన్యాయంగా అరెస్ట్ ఖండించారు




# మోడీకి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి...

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 31 :**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని మోడీకి క్షమాపణ చెప్పాలని బిజెపి మండల అధ్యక్షులు కొండ గోపి హెచ్చరించారు మోడీ తల్లి పై రాహుల్ గాంధీ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చింతకాని బస్టాండ్ సెంటర్లో బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొండ గోపి మాట్లాడుతూ దేశ ప్రధాని మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు రాహుల్ గాంధీ చేయటం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు తల్లి ఎవరికైనా తల్లేనని ఒక తల్లిని తిడితే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన అన్నారు బీహార్ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిహార్ వాటర్ లో జాభిత పై కాంగ్రెస్ వాళ్లు ఓటర్ జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఉండటం విడ్డూరంగా ఉందన్నారు కాంగ్రెస్ నాయకులు బిజెపి అగ్ర నేతలపై నోటికి వచ్చినట్లు దూషించటం ఏంటని వెంటనే రాహుల్ గాంధీ మోడీకి క్షమాపణ చెప్పాలని వారి డిమాండ్ చేశారు దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుంటే పోలీసులు అత్యుత్సాహంతో బిజెపి నాయకులు అడ్డుకొని అరెస్టు చేయడం ఏంటని ఆయన మండిపడ్డారు అరెస్టులతో బిజెపి నాయకులను నిరసనను అడ్డుకోలేరని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు గూగులోతు నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిలు గోద మంగయ్య ఇమ్మడి సత్యనారాయణ సీనియర్ నాయకులు కోరుపల్లి శ్రీను నాయకులు చెన్నూరి నాగచారి సత్తెనపల్లి గోపి ప్రవీణు సాయి కృష్ణ సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# పంట నమోదు ప్రక్రియ ప్రారంభం..

**చింతకాని ప్రభాత వార్త ఆగస్టు 31:**

మండలంలోని రైతులకు ఈనెల 26వ తారీకు నుంచి పంట నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి సోములపల్లి మానస ఒక ప్రకటనలో తెలిపారు రైతులందరూ కూడా తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ యొక్క పంటను నమోదు చేయించుకోవాల్సిందిగా ఆమె కోరారు అదేవిధంగా ఈ సంవత్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయడం జరుగుతుందనీ వరి, పెసర, పత్తి,మొదలగు పంటలను విక్రయించేటప్పుడు ఆన్లైన్ నమోదు తప్పనిసరి చేసినందున పంట నమోదు అనేది రైతు భరోసా కి తప్పనిసరి చేసినందున, రైతులందరూ కూడా పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలనీ ఆమె పేర్కొన్నారు ఈ పంట నమోదు కార్యక్రమం అక్టోబర్ 25 లోపు చేయించుకోవాల్సిందిగా రైతు సోదరులును విజ్ఞప్తి చేశారు.

# గణేష్ మండపాలలో అన్నదానం

**- ప్రారంభించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 – ప్రభాతవార్త:**





ఆధ్యాత్మిక ఉత్సవాల ద్వారా ప్రజల మధ్య ఐకమత్యం పెరుగుతుందని కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి అన్నారు. పట్టణంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి న అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ప్రారంభించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తాయని, సమాజంలో అన్నదానం అన్ని దానాలకంటే అత్యున్నతమైన దానం అన్నారు. యువ త ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యం ఇవ్వాలి అన్నారు.ముందుగా మండ పాలలో కొలువు దీరిన గణపయ్యలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర త్రివేది, జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు దేవి ప్రసన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా సెక్రటరీ గులాం మతీన్, నాయకులు రాజాక్, కెకె శ్రీను, వై శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌ఇన్‌స్పెక్టర్‌కు పదవీ విరమణ సన్మానం

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 – ప్రభాతవార్త:**



వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్నటువంటి ఉద్యోగులు ఏ ప్రదేశంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారని కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్ అన్నారు. ఆదివారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేసిన మొహమ్మద్ ఖాజా మక్సుద్ అలీ ఖాన్ పదవీ విరమణ కార్యక్రమాన్ని టూ టౌన్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనను బొకే, పూలమాలతో శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ గా మొదలైన ప్రస్థానం అంచలంచలుగా నిబద్ధతతో అంకితభావంతో కష్టపడి పనిచేసి సబ్ ఇన్స్పెక్టర్ వరకు ఎదిగారని 42 సంవత్సరాల పాటు సుదీర్ఘ సర్వీస్ను అందించారని అన్నారు. మనం ఎంతకాలం సర్వీస్ చేశామన్నది ముఖ్యం కాదని ప్రజలకు ఎంత సర్వీస్ చేసామన్నదే ముఖ్యమని ప్రతి ఉద్యోగి కర్తవ్యం దైవంశమానికం అన్నట్లు వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలోడి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ టూ టౌన్ సీఐ ప్రతాప్ వన్ టౌన్ సిఐ కరుణాకర్ త్రీటౌన్ సిఐ ఆర్ వెంకటేశ్వర్లు ఎస్సైలు రవి ,విజయలక్ష్మి మానస, రాకేష్ ,హెడ్ వ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**కొత్తగూడెం, ఆగస్టు 31 – ప్రభాతవార్త:**

భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు 48.00 అడుగులకు చేరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. ప్రస్తుతం నదీ ప్రవాహం ద్వారా 11,44,645 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతున్నదని ఆయన తెలిపారు.ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉధృతి కొనసాగుతుందని పేర్కొన్న కలెక్టర్, ముంపు ముప్పు ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇప్పటికే పునరావాస చర్యలు చేపట్టారని, అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రజల కోసం తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, పడవ ప్రయాణాలు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు, చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫీలు లేదా వీడియోల కోసం



ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం ప్రజలకు సులభంగా సహాయం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు క్రింది నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు:సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం – 08743 232444వరదల కంట్రోల్ రూమ్ - 7981219425

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి: సీఐ నరేష్

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని సీఐ కొండపర్తి నరేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో మీడియా లెవెన్,న్యాయవాదుల టీమ్ ఐ.ఎల్.పి.ఏ మధ్య జరిగిన ఫ్రెండ్స్ కప్ క్రికెట్ మ్యాచ్‌కు బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మీడియా లెవెన్ జట్టు పై గెలుపొందిన న్యాయవాదుల ఐ.ఎల్.పి.ఏ జట్టుకు ట్రోఫీని అందజేశారు.ఈ సందర్భంగా సిఐ నరేష్ మాట్లాడుతూ ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని,సమాజహితం కోసం నిరంతరం పని చేసే న్యాయవాదులు,మీడియా ప్రతినిధులు ప్రొఫెషనల్ క్రీడాకారులుగా ఆడటం హర్షించదగ్గ విషయమన్నారు, ఐ.ఎల్.పి.ఏ.జట్టు క్రీడాకారులు ఓపెనింగ్ బ్యాటింగ్ చేసిన రాధాక్రిష్ణ,చిన్నిక్రిష్ణ 58 పరుగులు జోడించడం కట్టుదిట్టమైన బౌలింగ్,ఫీల్డింగ్ చేయడం అభినందనీయమన్నారు.ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ టీం మరియు మీడియా లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐ.ఎల్.పి.ఏ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 162 పరుగులు చేయగా 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మీడియా లెవెన్ జట్టు 123 పరుగులు మాత్రమే చేయగా ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఐ.ఎల్.పి.ఏ) జట్టు 39 పరుగుల తేడాతో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది యెర్రా కామేష్, నవ తెలంగాణ వెంకటేశ్వర్లు (డీవీ), న్యాయవాదులు జే.గోపికృష్ణ,సాదిక్ పాషా,మారపాక రమేష్,చిన్ని క్రిష్ణ,దారావత్ రాధాకృష్ణ,వడ్లకొండ హరి, సాంసన్, సామంత్, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

**- పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఖమ్మం జడ్జి**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 31 – ప్రభాతవార్త:**



కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. పాల్వంచలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని ఖమ్మం జిల్లా జడ్జి రాజగోపాల్ కుటుంబ సమేతంగా దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అదికారులు, అర్చకులు ఆయన సాదర స్వాగతం పలికారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నపూర్ణా సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఈవో రజినికుమారి, పాలక



మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. దసరా ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు వచ్చేనెల 5వ తేదీ లోపు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఈవో తెలిపారు.




# సాంకేతిక ప్రతిభకు వేదికగా ప్రియదర్శిని హ్యాకథాన్

**- ముగిసిన 24 గంటల హాకథాన్**

**ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త:**



ప్రియదర్శిని మహిళల కళాశాలలో 24 గంటల హాకథాన్ నిర్వహించారు. విద్యార్థినులలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ హాకథాన్ వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న 24 గంటల హాకథాన్ ఒక సాధారణ పోటీ మాత్రమే కాదు, భవిష్యత్ సాంకేతిక దిశలో విద్యార్థినులకు మార్గదర్శకమైన ఒక అద్భుతమైన అనుభవం. ఈ తరహా వేదికలు విద్యార్థినులలోని సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సమస్య పరిష్కార నైపుణ్యాలను వెలికి తీసేందుకు దోహదపడతాయని అన్నారు, ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు సమాధానం టెక్నాలజీ ద్వారానే సాధ్యమవుతుందని, హెల్త్, ఎడ్యుకేషన్, వ్యవసాయం, పరిశ్రమ, పర్యావరణం - ప్రతి రంగంలోనూ కొత్త పరిష్కారాలు కావాలని పేర్కొన్నారు. అలాంటి సరికొత్త ఆలోచనలను వెలికితీయడమే హాకథాన్ యొక్క లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆర్ ఉపేందర్ రావు డైరెక్టర్ ఎక్యుజైర్ టెక్నాలజీస్, గుంటూరు మాట్లాడుతూ నేటి పోటీ ప్రాధాన్యత గల యుగంలో విద్యార్థులు పుస్తకాల పరిధిలోనే కాకుండా, ప్రాక్టికల్ గా సమస్యలను పరిష్కరించే సామర్థం కలిగి ఉండాలని, హ్యాకథాన్‌లాంటి వేదికలు వారికి సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా బృందపాటు, నాయకత్వం, సమయ నిర్వహణ, సమస్య పరిష్కార నైపుణ్యాలను కూడా నేర్పుతాయని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ 24 గంటల హ్యాకథాన్ విజయవంతంగా నిర్వహించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ హ్యాకథాన్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందిస్తూ, వారి భవిష్యత్ విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి



వెంకటరమణ మాట్లాడుతూ 24 గంటల హ్యాకథాన్ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణలోకి తేవడానికి, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికి అద్భుతమైన వేదికగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అయేషా మస్రత్, అమీనా తబస్సుము, సాద్విక, నాలుగో సంవత్సరం సిఎస్ఎఐడీ.. రిధా, నబా, గాయత్రి , మూడవ సంవత్సరం సి ఎస్ ఎం ఎ ఐడిఈసిఈ పూజిత, సమీరా, నాగఫణిత, రెండవ సంవత్సరం ఏఐడీ.. లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ

**ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణంలోని బ్యాంకు కాలనీ లోని 55వ డివిజన్ కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్ ఆధ్వర్యంలోని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం "స్మార్ట్ కిడ్జ్ పాఠశాల్ల ఆధ్వర్యంలో "సరస్వతి పూజ" కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించటం జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్మార్ట్ కిడ్జ్ కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పాల్గొన్నారు. 200 చిన్నారులకి సరస్వతి పూజ సామగ్రి, పుస్తకాలు, పెన్నులు, సరస్వతి దేవి



ప్రతిమ అందించారు.. చిన్నారులందరికీ సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలని ప్రార్థించారు.. ఈ కార్యక్రమంలో మోతరపు సుధాకర్, భాస్కర్ రావు, వేగినాటి మధు, నవీన్, ప్రసాద్, నరేష్ తదితర ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్నారు.



## తమ జీవితాలను పణంగా పెట్టిన కోల్ ఇండియా

**- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్**

**కొత్తగూడె, ఆగస్టు 31 - ప్రభాతవార్త:**

దేశానికి వెలుతురు ప్రసరింప జేసేందుకు తమ జీవితాలను పణంగా పెట్టిన కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జీవితాల్లో చీకట్లు క్రమ్ము కుంటున్నాయి. గౌరవ ప్రదమైన జీవితం కొనసాగాలంటే ఆర్థిక భద్రత, వైద్య సౌకర్యాలు అవసరం. ఇట్టి అవసరాలు తీర్చేందుకు బొగ్గు విశ్రాంత ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం1998 ప్రకారం 27 సంవత్సరాల క్రితం కనీస పెన్షన్ రూ.350 నిర్ణయించారు. నేటి ధరలకు అనుగుణంగా కరువు భత్యం లేని పెన్షన్ పెరగకపోవడం వలన దేశ వ్యాప్తంగా ఐదు లక్షల పెన్షన్దారులు దారిద్ర్య రేఖ దిగువున జీవిస్తున్నారు. ఎన్నో సార్లు పెన్షన్ పెంచాలని, మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని కేంద్ర మంత్రులకు, రాజకీయ నేతలకు వినతులు సమర్పించినను ఆశాజనక చర్యలు ప్రభుత్వాలు చేబట్టలేదు. పార్లమెంట్ ప్రతిపాదించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులను కూడ అమలుపరుచుటలేదు. కావున 2007 కు ముందు రిటైర్ కాబడిన వారికి 500 శాతం పెన్షన్ పెంచాలని, వినియోగదారుల ధర సూచిక ను బట్టి కరువు భత్యంతో అనుసాధించి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి పెన్షన్ సవరణ జరపాలని, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ రద్దు చేసి బొగ్గు మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖ, కోల్ ఇండియా, సింగరేణి, పెన్షన్ ఫండ్ రెగ్యులేరిటీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ ఫండ్ ఏర్పాటు చేయాలని బొగ్గు అమ్మకాల్లో టన్ను కు 20 రూపాయలు, కోల్ ఇండియా, సింగరేణి వార్షిక లాభాల్లో 2 నుంచి 3 శాతం వరకు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి నిధుల్లో, కేంద్ర బడ్జెట్లో కోల్ పెన్షన్ ఫండ్ కేటాయించాలని, కోల్ మైన్స్ పెన్షన్ పెంచాలని, విశ్రాంత ఉద్యోగులకు, అధికారులకు ఒకే రకమైన వైద్య విధానం అమలు పరచాలని ,మెడికల్ బిల్స్ లో రియంబర్స్మెంట్ చెల్లింపు లో జాప్యం నివారించాలని, సవరించిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్లు జారీలో జాప్యం నివారించాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని సెప్టెంబర్ 15 న కోల్ ఇండియా హెడ్డాఫీస్ ముందు కలకత్తాలో భారీ ప్రదర్శన నిర్వహించాలని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు పేరుకు కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సిద్ధమవుతున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, వంగ వెంకట్ తెలిపారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

***కల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:***

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామంలో, మెయిన్ రోడ్ లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించచారు. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు కర్నాటి సాంబశివరెడ్డి, కర్నాటి సదాశివరెడ్డి, జే భాస్కర్ రెడ్డి, టి సత్యనారాయణ రెడ్డి, ఎస్ నాగిరెడ్డి, ఎం మాధవరెడ్డి, పి చిన్న మాధవరెడ్డి, వి రవిబాబు, కె శివశంకర్ రెడ్డి, ఎం నరేందర్ రెడ్డి, జి వెంకట్రామిరెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు,



పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహాదానం అన్నదానం

**- రాపర్తి నగర్ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం**

**- 12 ఏళ్లుగా మట్టి గణపతికి పూజలు**

**- నేతృత్వ వహిస్తున్న డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

ప్రతి ఏటా ఘనంగా జరిగే గణేష్ ఉత్సవాలు ఈసారి కూడా భక్తి శ్రద్దలతో కొనసాగుతున్నాయి. ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ రమణ గుట్ట రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ నీరజ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ అన్నదానం మహా దానం అని, అన్నదానం చేయడం ద్వారా గణపతి ఆశీస్సులు పొందుతామని మన ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. అన్నదానం చేస్తే మనసుకు ఎంతో సంతృప్తి కలుగుతుందని, భక్తులు ఉత్సాహంగా వచ్చి అన్న ప్రసాదం స్వీకరించడం సంతోషాన్ని కలగజేస్తుందన్నారు. ఇందుకు చొరవ చూపుతున్న డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ను మేయర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సాంబశివరావు , హుస్సేన్ ,డివిజన్ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా కృష్ణవేణిశ్రీవిద్య ఫ్రెషర్స్‌డే

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 ః






శ్రీవిద్య, కృష్ణవేణి కళాశాలల ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మణుగూరులో జరిగిన ఈ కార్యక్రమానికి త్రివేణి, కృష్ణవేణి కళాశాలల డైరెక్టర్ గొల్లపూడి జగధీష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. స్థానిక స్నేహాఫంక్షన్‌హాల్ వేధికగా జరిగిన ఫ్రెషర్స్‌డేలో ముఖ్యఅతిధి జగధీష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడుమార్గాలకు వెళ్లకుండా ఉజ్వాళ భవిష్యత్తు దిశగా తమమార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు. తొలుత గత విద్యాసంస్థరంలో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమోంటోలు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటపాటలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీవిద్యకృష్ణవేణి కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్, అకడమిక్ డైరెక్టర్ మర్రి సారంగపాణి, ప్రిన్సిపాల్ పి.నాగేశ్వరరావు, శ్రీవిద్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బద్దం శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ నూకారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 2న సీపీఐ జనరల్‌బాడీ సమావేశం

**- సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 ః



ఈ నెల 2న సీపీఐ పినపాక నియోజకవర్గ స్థాయి జనరల్‌బాడీ సమావేశాన్ని మణుగూరులోని కిన్నెరా కల్యాణమండపం నందు నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి సీపీఐ మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, శాఖ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆపార్టీ నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి కోరారు. ఆయన ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన కార్యచరణ తదితర అంశాలను జనరల్‌బాడీ సమావేశంలో చర్చించనున్నట్లు ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు భాగం హేమంతరావు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్‌పాష, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, ఎస్కే.సర్వర్, తోట రమేష్, ఆదర్ల రాములు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభను విజయవంతం చేయాలి..

**- స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి..**

**- కార్యకర్తల సమావేశంలో రేగా కాంతారావు..**

ఇల్లందు(టేకులపల్లి), ఆగస్టు 31, ప్రభాతవార్త :




బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రెండు రోజులపాటు జిల్లాలో పర్యటించనున్నారని, ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం టేకులపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వచ్చే నెల 10,11 తేదీల్లో పర్యటించనున్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాది జిల్లాకు రాకుండా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించిన ఘనత కేసీఆర్ ది మాత్రమేనన్నారు. కేసీఆర్ ముందుచూపుతో రైతులకు ఏ ఇబ్బంది లేకుండా చేశాడని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలుగాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి నేడు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అదోగదిపాలైందని ఆరోపించారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ చేసిందేటని అడిగితే చాలన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని తెలపారు. గ్రామాల్లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేశామని భాదపడుతున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు ముందుకు రాని పరిస్థితి ఉందన్నారు. ఇల్లందులో 100 పడకల ఆసుపత్రి ఇచ్చింది కేసీఆర్ అని, ఇప్పుడున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పులను ఎత్తు చూపుతున్న బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ప్రతినిధులపై కేసులు పెడుతున్నారని, కేసులకు, బెదిరింపులకు బయపడమని అన్నారు. గతంలో శంకుస్థాపన చేసిన గద్దెలను కూల్చి అక్కడే మళ్ళీ స్థాపన చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ పర్యటన అంటేనే కాంగ్రెస్ నాయకులకు వెన్నులో వణకు పడుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి గ్రామాలలో గులాబీ జెండా ఎగురవేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయల సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్‌ఎస్ నాయకులు దేవీలాల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కామేపల్లి చిదంబరం, టేకులపల్లి మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్, ఇల్లందు వైస్ ఎంపీపీ ప్రమోద్, ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్, బయ్యారం మండల అధ్యక్షులు గణేష్, కామేపల్లి అధ్యక్షులు అచ్చయ్య, గార్ల అధ్యక్షులు లక్ష్మణ్, బీఆర్‌ఎస్ ఇల్లందు టౌన్ నాయకులు సీలివేరు సత్యనారాయణ, జేకే శ్రీను, వెంకటేశ్వర్లు, టేకులపల్లి ప్రధాన కార్యదర్శి బోడబాలు, బీఆర్‌ఎస్ నాయకులు రాధ, సత్యనారాయణ, కంభంపాటి రేణుక, ధనలక్ష్మి, బానోత్ రామా నాయక్, అప్పారావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**- సమావేశంలో ఘర్షణ..**

టేకులపల్లిలో జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో కార్యకర్తలకు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ దంపతులకు మధ్య వాగ్వాదం జరిగింది. బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత, సూర్యాపేటకు చెందిన సంజీవ్ నాయక్ తో ఎందుకు తిరుగుతున్నారని మాజీ ఎమ్మెల్యే భర్త నర్సింగ్ అడిగినట్లు తెలిసింది. దీంతో కొంతమంది కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము ఎవరి పక్షం కాదని పార్టీ అభివృద్ధి కోసమే పని చేస్తున్నామని తెలిపారు. పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు వ్యవహరించడం సరికాదని, నేను మాట్లాడితే ఎవరు ఉండరు మల్లి అని, ఆ పరిస్థితి తీసుకురావద్దని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ గట్టిగా హెచ్చరించారు. కొంతసేపటి తర్వాత ఘర్షణ వాతావరణం చల్లబడడంతో ఎవరికివారు వెను తిరిగారు.






## విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం

**- ఏఈ వేణుగోపాల్**

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 31:



విద్యుత్ ప్రమాదాలు జరిగే తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని,ప్రమాదాల బారిన రైతులు ప్రజలు పడకుండా విద్యుత్ అధికారులు సూచించిన సూచనలు వినియోగదారులు పాటించాలని విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ తెలియజేశారు. మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల విద్యుత్ శాఖ కార్యాలయంలో అయన ఆదివారం మాట్లాడుతూ ఇంటికి వైరింగ్ చేసేటప్పుడు నాణ్యమైన వైరు వాడాలని సూచించారు.గణపతి మండపాల వద్ద సైతం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని సూచించారు. సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి బిల్లులు సేకరిస్తున్నారని, విద్యుత్ బకాయిలు చెల్లించి అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## విఘ్నేశ్వరుని నిమజ్జనాలు షురూ

**- మణుగూరులో నిమజ్జన ఊరేగింపులు**

**- అన్నదానాలు, ప్రత్యేక పూజలు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 ః



మణుగూరు మండలంలో వినాయక నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పంచమరాత్రులు మాత్రమే వేడుకలు నిర్వహించిన పలు మండపాల నిర్వాహకులు ఆదివారం ఘనంగా నిమజ్జన కార్యక్రమాలు చేశారు. ఇందులో భాగంగా మండపాల వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణపతి ఉత్సవ కమిటీల నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. మణుగూరు మండలం, పట్టణంలో ఆనందోత్సాహాల నడుమ గణనాధులను ఊరేగింపులతో నిమజ్జనానికి తరలించారు. జైభోలో గణేష్‌మహరాజ్‌కీ.. జైగణేష్.. గణపతి బప్పా మోరియా అంటూ నిమజ్జనానికి తరలించారు. మండలంలోని కొండాయిగూడెం వద్ద గోదావరిలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. బొజ్జ గణపయ్యలను ఉత్సవ కమిటీల నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లు, లారీలు, ట్రాలీ ఆటోల వంటి వాహనాల్లో నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నిమజ్జనంలో భాగంగా సాంస్కృతిక నృత్యప్రదర్శనలు, చిన్నారులు, యువకులు, మహిళలు అత్యంత ఆనందోత్సాహాల నడుమ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని కేరింతలు కొడుతూ రంగులు జల్లుకున్నారు. మణుగూరు సీఐ పాటి నాగబాబు పర్యవేక్షణలో ఎస్సై రంజిత్ ఆధ్వర్యంలో సిబ్బంది ఊరేగింపు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా అసోసియేషన్లు, ఉత్సవకమిటీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం

**ఇల్లందు టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

పట్టణంలోని జగదాంబ సెంటర్లో విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొట్టడంతో ఆ స్తంభం విరిగి ప్రమాదకరంగా మారింది. చెట్టుపై విద్యుత్ స్తంభం వాలి ఉన్నప్పటికీ దానిని మార్చకుండానే విద్యుత్ సరఫరాను కొనసాగిస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయినప్పటికీ అధికారులు ఇప్పటివరకు విద్యుత్ స్తంభాన్ని మార్చకపోవడం గమనార్హం. వివిధ పనులు నిమిత్తం ప్రతిరోజు ఆ మార్గం గుండా అనేక మంది ప్రజలు ప్రయాణం చేస్తుంటారు. అనుకోని ప్రమాదం ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరని ప్రజలకు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి



సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి..

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని దూషించారని నిరసిస్తూ మండలంలోని రొంపేడు చెక్ పోస్టు వద్ద ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బట్టు రమేష్ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం రాహుల్ గాంధీ అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, ఆంజనేయులు, చాట్ల కృష్ణ, సందీప్,



నరసింహారెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుడిగా గౌస్ సేవలు మరువలేనివి

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు గౌస్ అందించిన ప్రోద్బలం సేవలు మరువలేనివని డి వై జి ఎం పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారం అన్నారు. ఆదివారం షేక్ గౌస్ పదవీ విరమణ మహోత్సవం కార్యక్రమాన్ని ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాలలో నిర్వహించారు. షేక్ గౌస్ సింగరేణి పాఠశాలలో 33 సంవత్సరాల విధి నిర్వహణలో ప్రైమరీ హెడ్మాస్టర్ గా రెండు సంవత్సరాలు పనిచేసి పదవి విరమణ అభినందనీయమన్నారు. సింగరేణి పాఠశాలలో నందు అంకితభావంతో, అకుంఠిత దీక్షతో వృత్తినే దైవంగా భావించి, నీతి నిజాయితీలతో, పనిచేసి సహోద్యోగుల మరియు



అధికారుల మన్నలి పొంది, ఈరోజు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వారి శేష జీవితం, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా శాలువాలు పూలమాలతో సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, అధ్యక్షతన నిర్వహించిన. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ బి శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు, నరసమ్మ , బి రవీందర్ , విష్ణు ప్రియ , స్టాఫ్ సెక్రటరీ ఏ శ్రీనివాసరావు , ధనలక్ష్మి , ఎన్సిసి మాస్టర్ ఏ రాజా గౌడ్ , స్కౌట్ మాస్టర్ జి మహేష్ కుమార్, పిఈటి రాధ , పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది, బంధుమిత్రులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ పథకంలో ప్రతి మహిళకు రూ.2500 ఇవ్వాలి

**ములకలపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అరికట్టాలిపిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కార్యదర్శి తోడెం దుర్గ డిమాండ్మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి. ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2500 రూపాయలు ప్రతి మహిళ అకౌంట్ లో జమ చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములకలపల్లి మండల పరిధిలో ముకమామిడి గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల మహాసభ మడకం విజయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ మాట్లాడుతూ. ఆరు గ్యారెంటీ ల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వం ఇకనైనా స్పందించి ప్రతి మహిళా ఎకౌంట్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని విధాలుగా సమాన హక్కులు కల్పించాలని మహిళల మీద జరుగుతున్న దాడులు, అత్యాచారాలు ప్రభుత్వాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని, గ్రామాలలో బెల్ట్ షాపులు అరికట్టి కుటుంబాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు గ్రామాలలో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మనివ్వడం సరికాదని, మద్యానికి పద్యానికి బానిసై ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయని, ప్రభుత్వాం మాత్రం నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యిందని ప్రభుత్వాన్ని విమర్శించారు. గత వారం పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో దోమలు ప్రబలి ప్రతి ఇంటిలో విష జ్వరాల బారిన పడుతున్న ప్రభుత్వాం మాత్రం పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం వైద్య అధికారులను ఆదేశించి వెంటనే గ్రామాలలో హెల్త్ క్యాంపులు



నిర్వహించాలని, ప్రతి గ్రామంలో బ్లీచింగ్ శానిటరీ, క్లీనింగ్ వంటి పారిశుద్ధం కార్యక్రమాలు చేపట్టాలి. ప్రతి ఇంటికి దోమతెరలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ. మహిళలను ఉద్దేశించి సమాజంలో మహిళల మీద జరుగుతున్న దాడులు అరికట్టాలని, సమాజంలో స్త్రీ పురుషులు వంటి భేదాలు లేకుండా ఇద్దరికీ సమాన హక్కులు కల్పించి మహిళలు అన్ని విధాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని మాట్లాడారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు నూప సరోజిని, రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు, పౌర హక్కుల సంఘం నాయకులు బండారి నాగేంద్రబాబు మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ప్రవేశపెట్టడం జరిగింది. సంఘ అధ్యక్ష, కార్యదర్శులుగా మడకం విజయ, కల్లూరి పద్మ, ఉపాధ్యక్షులు ఇర్పా తులసమ్మ, సహాయ కార్యదర్శిగా మోడియం శ్యామల కోశాధికారిక తురసం భవాని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా సున్నం రమాదేవి పదం పాపమ్మ సోడే ముత్తమ్మ ఈసం శ్రీలత పొడియం పుష్ప సోయం సుహాసిని, బండారు సుహాసిని ఈర్ప జయమ్మ పాయం వెంకటమ్మ కనకం దుర్గ పద్దం శ్యామల తదితరులను మండల సభ్యురాలుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు తాటి రత్తమ్మ మండల మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## 3గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ (ఐ ఎఫ్ టి యు) వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొగర సామెల్, డి.ప్రసాద్, ఇఫ్టు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి లు డిమాండ్ చేశారు. ఇఫ్టు కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న హైదరాబాద్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికులు గ్రామాలను శుభ్రపరుస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. పొద్దస్తమానం గ్రామపంచాయతీలలో విధులను నిర్వహిస్తూ చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ జరుగు సదస్సును గ్రామ పంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు, గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల నాయకులు చింతల భాగ్యమ్మ, భానోత్ భీముడు, భూక్య తిరుపతి, రామిశెట్టి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు దివ్యాంగులే చేయూత

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



ఆపదలో ఉన్న తోటి ది వ్యాం గు డి ని ఆదుకునేందుకు దివ్యాంగులే వారి ఐక్యతను చాటుతూ వారికి తోచిన ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. వివరాలు ఎలా ఉన్నాయి పట్టణంలోని ఒకటో వార్డ్ సత్యం పురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు రవీందర్ రెడ్డి హీనతతో బాధపడుతున్నాడు. కొత్తగూడెం జిల్లా వైద్యశాలలో నాలుగు రోజులు చికిత్స చేయించుకొని ఇంటికి తిరిగి వచ్చిన రవీందర్ రెడ్డి కి తదుపరి చికిత్స నిమిత్తం 4 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తల్లిదండ్రులు లేని దివ్యాంగుడైన రవీందర్ రెడ్డి జీవనం భారంగా మారింది ఈ క్రమంలో పరిస్థితిని గుర్తించిన ఆ సంఘం ఆర్థిక చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ దయనియా పరిస్థితిని అర్థం చేస్కోని ఆర్థికంగా కొంత వరకు సహాయం చేయడానికి ముందుకు వచ్చి దివ్యాంగులు అందజేసిన నగదు మొత్తాన్ని రవీందర్ రెడ్డి కి అందజేశారు. భవిష్యత్తులో తమ వికలాంగులకు ఎలాంటి ఆపద వచ్చిన సమస్య వచ్చిన ఒకరికి ఒకరు సహాయం చేసుకునేందుకు ఐక్యతగా ముందుకు వెళ్ళనున్నట్లు ఈ సందర్భంగా ఎన్ పి ఆర్ డి ( ఇండియా) ప్రతినిధులు ప్రవీణ్, రాజేందర్ తెలిపారు. ఇది ఇలా ఉండగా తనకు ఆర్థిక సహాయ చేసేందుకు ముందుకు వచ్చిన, సహకరించిన ప్రతి ఒక్కరికి బాధిత దివ్యాంగుడు రవీందర్ రెడ్డి ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమం ఎన్ పి ఆర్ డి (ఇండియా) లో ప్రెసిడెంట్ ప్రవీణ్, సెక్రటరీ రాజేందర్ యాక్టీవ్ ఆర్గనైజషన్ శివాజీ పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్న సమారాధన

*దమ్మ పేట రూరల్ ఆగస్టు 31 ప్రభాతవార్త :*



వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రంలోని దమ్మపేట మోడల్ కాలనీలో, సంత బజారులో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ఆదివారం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం గణేష్ నిమజ్జన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

*కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :*

కామేపల్లి పంచాయతీ పరిధిలోని రహదారులకు ఇరువైపులా, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలలో పెరిగివున్న పిచ్చి మొక్కలను, చెత్తను సత్వరమే ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా తొలగించాలని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య ఆదివారం కోరారు. ప్రస్తుతం కామేపల్లి నుండికామేపల్లి క్రాస్ రోడ్డుకు ఇరువైపులా పెరిగివున్న పిచ్చి మొక్కలను తొలగిస్తు న్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో కూడా అంతర్గత రహదారులకు ఇరు వై పులా ఉన్న పిచ్చి చెట్లు, చెత్తను తొలగించి శుభ్రపరచాలని కోరారు. అన్ని ప్రభుత్వ మండల కార్యాలయాలతో పాటు పాఠశాలలు, అంగన్వాడీలు పరిసరాల్లో కూడా పెరిగి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా గణపతిస్వామి నవరాత్రుల ఉత్సవములు



*మేళ్లచెరువు ఆగష్ట్ 31 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవాసవి భవన్‌లో ఆదివారం శ్రీగణపతిస్వామివారి 5వరోజు నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. కొప్పురావూరి రవిసౌమ్య, విడాల వెంకటేశ్వర్లు పద్మావతి పీటలపై ఆశీనులుకాగా గణపతిస్వామివారి, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి, శ్రీసూర్యదేవుని అష్టోత్తర శతనామార్చనలు, పంచామృతాభిషేకములు, మంగళ హారతులు, పలు పూజాకార్యక్రమాలను వేద పండితులు సుదర్శనం ప్రసాదాచార్యులు శాస్రోక్తంగా జరిపించారు. మండలంలోని అన్ని దేవాలయాలలో, అన్ని గ్రామాలలో, కాలనీలలో గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవాల 5వరోజు పూజా కార్యక్రమా లు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. 5వ రోజు సందర్బంగా భజన కోలాటములతో, ఊరేగి ంపులతో స్థానిక రామమందిరం వద్ద ఏర్పాటు చేసిన గణపతిస్వామివారిని కన్నుల పండువగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అ న్ని గ్రామాలలో 5వరోజు నవరాత్రుల ఉత్సవములు ఉత్సాహభరితంగా, భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, వెనావాన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం అందజేత

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 31 ప్రభాతవార్త*

తల్లి దండ్రులు కోల్పోయిన 24వ వార్డుకు చెందిన పేద అనాథ కుటుంబానికి గౌడ సంఘ నాయకుడు తండు సాయిరాం గౌడ్ రూ.3 వేల విలువ చేసే 50 కేజీల బియ్యంను కుటుంబసభ్యులైన దివ్య, దుర్గాభవానిలకు ఆదివారం అందించారు. ఏ ఆసరాలేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని తనవంతుగా చిరు సహాయంగా బియ్యంను అందజేసినట్లు తెలిపారు.

## ఉపాధ్యాయులకు మండల స్థాయి క్రీడా పోటీలు



*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోనిపలు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ఆదివారంస్థానిక బాలికోన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడలు నిర్వహించారు. మండలవిద్యాశాఖ అధికారి పి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఈ క్రీడల నిర్వహణజరిగింది. పురుషుల విభాగంలో క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్, చదరంగంఅదేవిధంగా మహిళల విభాగంలో కబడ్డీ టెన్ని కాయట్, లెమన్ స్పూన్, చదరంగం ఆటలు ఆడిరచారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుహరిత, వీరేశ్వరరావు, కొండలరావులతో పాటు మండల పరిధిలోని అన్ని పాఠశాలలపీడీలు పీఈడీలు, సీఆర్‌పిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా గణేష్ నిమజ్జనాలు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆదివారం గణేష్ నిమజ్జనాలు కోలాహలంగాజరిగాయి. వినాయకచవితి పర్వదినాన్ని పురష్కరించుకొని పట్టణంలోనిభగత్‌సింగ్ సెంటర్, రామాలయం, కోనేటిబజార్, అటెండర్స్ కాలనీ, వడ్డెరబజార్ తదితర మండపాల్లో కొలువుదీరిన గణనాధులను ఉత్సవ కమిటీ సభ్యులఆధ్వర్యంలో బాణసంచా కాల్చుతూ, డప్పు వాయిద్యాలతో, నృత్యాలతో, రంగులుపూసుకుంటూ భక్తిశ్రద్ధలతో ఊరేగింపు జరిపారు. చిన్నారులు, యువతీ, యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని రంగులు పూసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. పట్టణ సమీప అంకమ్మచెరువులో నిమజ్జనం నిర్వహించారు. ఎటువంటిఅవాంచనీయ సంఘటనలు జరగ కుండా పోలీస్‌లు, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టారు.



## ఘనంగా దొండపాటి వర్ధంతి

*దమ్మపేట రూరల్ ఆగస్టు 31 ప్రభాతవార్త :*



నాయుడుపేట గ్రామంలో దొండపాటి వెంకట సుబ్బారావు 27 వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుబ్బారావు స్మారక స్తూపం వద్ద జిల్లా పార్టీ సభ్యులు పిట్టల అర్జున్ జెండా ఎగరవేశారు. సీనియర్ నాయకులు దొడ్డ లక్షీ ్మనారాయణ సుబ్బారావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు మాట్లాడారు. దొండపాటి వెంకట సుబ్బారావు ఆనాటి జమీందారీలు, పెత్తందారులు, పేదలను, రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులను వేధింపులకు గురి చేస్తుంటే దోపిడీకి వ్యతిరేకంగా పేద ప్రజల తరఫున ఎర్రజెండా చేతబట్టి ప్రజల తరఫున పోరాటాలు నిర్వహించారని గుర్తు చేసుకున్నారు. దొండపాటి సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి సిహెచ్ బ్రహ్మయ్య, కూచిపూడి రవి, ఈలపోలు బిక్షం, గుండు రామ్మూర్తి, ఎస్.కె నభి, దొండపాటి రామారావు, మాదాల పెద్ద చంద్రరావు, నరుకుల్లా వెంకటేశ్వరరావు, ఏలపోలు శ్రీనివాసరావు, మురహరి రఘు, నిమ్మగడ్డ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో 9న ఛలో హైదరాబాద్



*దమ్మపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

సెప్టెంబర్ 9 న హైదరాబాద్ లో జరిగే వికలాంగుల, వితంతువుల, ఒంటరి మహిళలమహాసభ ను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ తెలంగాణ స్టేట్ సెక్రటరీ కొలికిపోగు కాంతారావు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పట్వారిగూడెంగ్రామంలో జరిగిన సమావేశంలో కాంతారావు మాదిగ మాట్లాడుతూ హైదరాబాద్ లో 9నజరగబోయే మహాసభలో వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు గురించిమాట్లాడనున్నట్లు తెలిపారు. ఎలక్షన్ ముందు రేవంత్ రెడ్డి వికలాంగులకురూ.6వేలు ఇస్తానని మభ్యపెట్టి ఓట్లు దండుకొని రెండు సంవత్సరాలు అయినాఇంకా కాలయాపన చేస్తూ వికలాంగులకు ఇస్తానన్న హామీలు నెరవేర్చకపోవడం వల్లపద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జరుగుతున్న చలో హైదరాబాద్‌కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలిగిపోకు ధర్మరాజు, నారపోగు సీతారాములు, గద్దల శ్రీను, ఏసు, నారపోగు, సునందరావు, కొలికిపోగు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో కార్మికులకు హెల్త్ క్యాంపెయిన్



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలోని సయ్యద్ మియాజాని భవన్‌లో ఆదివారం సిపిఐ, భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ, ఇతర నిర్మాణకార్మికులకు హెల్త్ చెకప్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగాకార్మికుల హెల్త్ కార్డులను ఈ హెల్త్ క్యాంపెయిన్‌లో రెన్యువల్‌చేశారు. కార్మికుల ఆరోగ్య సమస్యలను హెల్త్ క్యాంప్ వైద్య ప్రతినిధులబృందం అడిగి తెలుసుకుని, వారికి ఆరోగ్య సలహాలు అందజేశారు. వివిధ రంగాలకార్మికులు అధిక సంఖ్యలో ఉత్సాహంతో ఈ హెల్త్ క్యాంపెయిన్ లో పాల్గొనడంజరిగింది. లేబర్ హెల్త్ కార్డులు లేని భవన నిర్మాణ కార్మికులు, ఇతరరంగాలలోని శ్రామిక కార్మికులు హెల్త్ కార్డులను తీసుకోవలసిందిగా, వాటివల్ల కలిగే ఉపయోగాలను కార్మిక వర్గానికి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, జిల్లా నాయకులు గన్నినరామకృష్ణ, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, చీపుర్ల సత్యవతి, జోగిరాజు, గద్ద సూర్య కుమారి, పిల్లి దుర్గ, సైదా, .చెన్నారావు, కమ్యునిటి హెల్త్ క్యాంపెయిన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*హుజూర్ నగర్ రూరల్, ఆగస్ట్ 31,ప్రభాతవార్త..*

గ్రామాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం ,మండల కార్యదర్శి పోసనబోయిన .హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆదివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. సిసి రోడ్లు, వార్డులలో డ్రైనేజీ లేక రోడ్లపైనే నీళ్లు ఆగి దోమలు విపరీతంగా ఉన్నాయని అన్నారు. గ్రామాలలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ,డ్రైనేజీల పుడిక తీసి నెల రోజులు అవుతున్న ఇంతవరకు చెత్త కుప్పలు ఎత్తలేదనన్నారు.

## పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి

### కనీస వేతనం, ఉద్యోగ భద్రత కోసం పోరాడుదాం






**కారేపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త :**

పల్లెలో పారిశుధ్యం పనులతో ప్రజలను రోగాల బారి నుండి కాపాడుతున్న పంచాయతీ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టిచారికి చేయించుకుంటున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) కారేపల్లి మండల మహాసభ జరిగింది. ఈసభలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకవచ్చి మల్టీపర్పస్ విధానం కార్మికులను కాలరాసేదిగా ఉందన్నారు. నెలవారి వేతనాలు లేక కార్మికుల కుటుంబాలు అవస్థల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు నిధులు లేక పారిశుధ్య పనులు, మరమ్మత్తులు చేయలేక పంచాయతీ ప్రజల ఈసడింపులకు గురవుతున్నారన్నారు. పోరాటాలతోనే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత సాధ్యమన్నారు. నూతన కమిటీ ఎన్నిగ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షకార్యదర్శులు ఎస్‌కె.హుస్సేన్, శాతురాజుపల్లి నాగేశ్వరరావు తో పాటు మరో 19 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## జోగ్గూడెం లో ముమ్మరంగా క్లోరినేషన్



**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామం లో పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఆదివారం ముమ్మరంగా క్లోరినేషన్ కార్యక్రమాలను నిర్వహించారు.రహదారులకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు.వర్షాకాలం దృష్ట్యా మంచినీటి వనరులలో క్లోరినేషన్ నిర్వహించారు. దోమలు వృద్ధి చెందకుండా నిల్వనీటి గుంటలో ఆయిల్ బాల్స్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.పరిశుభ్రతను పాటించి వ్యాధుల బారిన పడకుండా ఉండి అభివృద్ధి చెంది ప్రజలు ప్రగతి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు.ఎంపీడీవో జీ.రవీందర్, పంచాయతీ స్పెషలాఫీసర్ బి.తారా దేవి సూచన మేరకు నిర్వహించిన ఈ పారిశుధ్య కార్యక్రమాలలో లోకల్ పంప్ ఆపరేటర్ జర్పల హేమ్లా, పంచాయతీ గుమస్తా జర్పల తిలక్,మల్టీ పర్పస్ వర్కర్ జర్ప బాలు, స్థానికులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించిన మల్లి బాబు యాదవ్



**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాత వార్త:**

మహా గణపతి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా కామే పల్లి మండలం పండితాపురం గ్రామంలోని రామాలయంలో మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం జరిగింది.వందలా ది మంది పాల్గొన్న అన్నదాన కార్యక్రమంను ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి,డిసి సిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తదనంతరం మల్లిబాబు యా దవ్ మాట్లాడుతూ దేశ వ్యా ప్తంగా దాదాపు 130 సంవత్స రముల క్రితం ప్రారంభించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశ ప్రజల సమైక్యతకు స్వాతంత్ర ఉద్యమకాంక్షకు ప్రతీకగా నిలిచిపోయాయని, నాటినుండి నేటి వరకు ఏటేటా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి పల్లెలో నగరాలలో భారీ మండపాలతో, భారీ విగ్రహాల సెట్టింగులతో యువకులు అత్యుత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. గణపతి నవరాత్రుల కార్య క్రమాలను శాంతియుతంగా సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆ గణనాథుని ఆశీర్వాదాలు కలిగాలని, గ్రామాలలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలతో పచ్చని పైర్లతో కళకళలాడాలని,భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో గుంటుపల్లి వెంకట్రావు,దిండిగల శబరి నాథ్,భూక్య నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, జన్నారపు లింగయ్య, తోటకూరి నరసింహారావు, పగిడిపల్లి రాములు,దొడ్డ శ్రీను,ఎర్రగడ్డ చంద్రయ్య,కత్రోజ్ రామ య్య,దేరంగుల తిరపయ్య, కె.నరసింహారావు,నాగండ్ల పిచ్చయ్య,చింతల వెంకటే శ్వర్లు,దుద్దుకూరి ఉపేందర్, గంట శ్రీను,పబ్బతి నరసిం హారావు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కామేపల్లి, ఆగస్టు 31 ప్రభాత వార్త:**

కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు ధరావత్ ముత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి సంఘం తరఫున వారి కుటుంబ సభ్యులు ధరావత్ మంగ కి రూ.10,000 తో పాటు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రూ. 5000 మొత్తం రూ.15,000ను ఆదివారం ఆర్థిక సహాయం గా అందించారు.ఈ కార్యక్ర మంలో కొమ్మినేపల్లి మత్స్య పారిశ్రా మిక సహకార సంఘ అధ్యక్షులు మేకల మల్లికార్జున రావు,పాలకవర్గ సభ్యులు బండి నాగేశ్వరరావు,బానోతు నరసింహనాయక్,తురక బిక్షం భూక్యా నాగేంద్రబాబు,బానో తు లక్ష్మ,గుగులోత్ కిషన్, గుగులోతు లక్ష్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.




## పార్టీ విస్తరణకు కృషి చేయాలి



**కారేపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త**

గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన వ్యక్తి స్వర్గీయ గుగులోతు మంగని ఆయన మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండల పరిధిలోని భాగ్యనగర తండాలో గ్రామంలో ఆదివారం జరిగిన సంస్మరణ సభ సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని నిబద్ధతగల కార్యకర్తని క్రమశిక్షణ కలిగి పార్టీ కోసం పరితపించాడన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో కూడా కీలక పాత్ర పోషించాడు అన్నారు ఆయన స్ఫూర్తితో పోరాటాలు ఆందోళనలు నిర్వహించాలన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... తాడిత పీడిత ప్రజల కోసం పోరాడేది ఒక కమ్యూనిస్టులేనని భౌతికంగా వారు మరణించిన వారి ఆలోచనలు సహజీవంగా ఉంటాయన్నారు. ఈ సంస్కరణ సభలో సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతా దేవి, రావి శివరామకృష్ణ,శంకర్, బంధం నాగయ్య, జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ గుగ్గులోతు రామ్ చందర్, బస శ్రీనివాసరావు, నాయకులు పాటి అనంతరాములు రాయల రామారావు, పోతన బోయిన రవి, సహదేవ్, అమృ భాగ్యనగర్ తండా శాఖ కార్యదర్శి బావు సింగ్,కౌలియా హరి సింగ్, రవి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

## పోలీసుల అదుపులో గొర్రెపోతు దొంగలు

**కారేపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త:**



ఇద్దరు గొర్రెపోతు దొంగలు కారేపల్లి పోలీస్ స్టేషన్లో పోలీసుల అదుపులో ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలోని మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు ఇంట్లో దొడ్లో కట్టివేసిన సుమారు 35 కేజీల గొర్రెపోతును శనివారం రాత్రి ఇద్దరు దుండగులు అపహరించారు. వెంటనే గొర్రెపోతు పోయిందని గమనించిన గడ్డం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ఊర్లో రెండు ద్విచక్ర వాహనాలపై తిరుగుతుండగా దూదిమెట్ల శివ,,,ఎల్లబోయిన సురేష్ అనే ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా ఉండడంతో వారిద్దరినీ ప్రశ్నించగా దూదిమెట్ల శివ వేసుకున్న చొక్కాపై గొర్రెపోతును ఎత్తుకున్న ఆనవాళ్లు కనిపించడంతో ,వారిని ఎంతసేపు ప్రశ్నించినా గానీ సమాధానం సరిగా చెప్పకపోవడంతో, కారేపల్లి పోలీసులకు సమాచారం అందించి, వారిద్దరిని పోలీసులకు పట్టించారు. ప్రస్తుతం ఈ ఇద్దరు కారేపల్లి పోలీస్ స్టేషన్లో విచారణలో ఉన్నట్టు సమాచారం. కాగా శనివారం రాత్రి దొంగిలించబడ్డ గొర్రెపోతును పోలీసులు ఆదివారం రికవరీ చేసి, పోలీస్ స్టేషన్కు తరలించినట్టు తెలుస్తోంది.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**కారేపల్లి : ఆగస్టు 31 ప్రభాతవార్త**



గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన సింగరేణి మండలంలోని పేరుపల్లి గ్రామంలో శనివారం అర్ధ రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం..పేరుపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖలీమ్ (50) గత కొంత కాలంగా హైదరాబాద్ లో కుటుంబం తో కలిసి నివసిస్తున్నాడు. శనివారం అర్ధరాత్రి 12 గంటల సమయం లో మంచినీళ్లు అవుతున్నాయని లేచి, మంచినీళ్లు తాగి పడుకున్నాడు . కొద్దిసేపటికిఅకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు

## ధన్యజీవి పసుమర్తి సూర్యం..

**కొణిజర్ల ఆగస్టు 31 ప్రభాత వార్త:**

మండలంలోని తనికెళ్ళ గ్రామానికి చెందిన సిపిఐ నాయకుడు నిస్వార్థపరుడు అమరజీవి పసుమర్తి సూర్యం ధన్యజీవిడని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దండపాటి రమేష్ కొనియాడారు.ఆదివారం మండలంలోని తనికెళ్ల సిపిఐ కార్యాలయంలో కనపర్తి విష్ణుమూర్తి అధ్యక్షతన జరిగిన పసుమర్తి సూర్యం వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన సూర్యం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.అమరవీరుల స్ఫూర్తితో సమస్యలపై సమరశీల పోరాటాలకు సమయత్వం కావాలని వారు పిలుపునిచ్చారు.వారు ఆశయాలను వారి సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని అప్పుడే వారి కల్పించే నివాళులు అర్థం ఉంటుందని చెప్పారు.తొలుత నాయకులు సూర్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోనాయకులు మాజీ సర్పంచ్ గడల సీతారామయ్య యాస వెంకటేశ్వర్లు లేడు పైన గోపాలరావు కామెడీ గుమ్మడవెల్లి సైదేశ్వర రావు పెదమల రత్తయ్య వేరయ్య శంకర్రావు భాష నాగరాజు పుల్లయ్య



వీరయ్య వీరభద్రం అంజయ్య రామారావు మల్లికార్జున సీతారాములు నాగేశ్వరరావు లాలయ్య వీరస్వామి నాగులు, సూర్యం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులు మారిన ఓటర్లు

**- ఓటరు జాబితా ముసాయిదాపై పిర్యాదుల వెల్లువ**

**- సామాజిక కార్యకర్త కాటినేని శ్రీనివాసరావు**

పెనుబల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త

పెనుబల్లి మండలంలో మండల పరిషత్ అధికారులు స్థానిక ఎన్నికల కోసం తయారు చేసిన ఓటర్ల జాబితా ముసాయిదా గందరగోళానికి దారితీసిందని సామాజిక కార్యకర్త కాటినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. గ్రామంలోని నివాస గృహాల వరుస క్రమంలో ఓటర్ల జాబితాను తయారు చేయాలని స్పష్టమైన నియమం ఉంది.కానీ, అధికారులు ఒక క్రమ పద్ధతిని పాటించలేదు అన్నారు. వీరి చర్యల వలన ఒక వార్డులో ఉండాల్సిన ఓటరు మరో వార్డుకు బదిలీ అయ్యారు అన్నారు. నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోలేదని అర్థమవుతోంది అన్నారు. స్థానిక అధికారులు తయారు చేసిన ముసాయిదాపై ఆరోపణలు, ఫిర్యాదులు, అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి అన్నారు. ఓటర్ల జాబితాను ఎలా తయారు చేయాలో



నిర్దిష్టమైన ఎన్నికల నియమావళి ఉంది అన్నారు. అయినప్పటికీ ఆ నియమాలను అమలు చేయలేదు అన్నారు. తమ ఇష్టానికి అనుగుణంగా తమ వార్డు ప్రతినిధిని ఎన్నుకొనే ఓటర్ల రాజకీయ హక్కులకు భంగం కల్గే విధంగా తయారు చేయడం విమర్శలకు దారి తీసింది అన్నారు. ఎటువంటి జంకూ బొంకూ లేకుండా ఇష్టానుసారం మార్పులు ( జబ్లింగ్ ) చేయడంలో అధికారుల ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదు అన్నారు. స్థానిక అధికారులకు జిల్లాస్థాయి అధికారులు ఇచ్చిన శిక్షణ ఏమైందో బోధపడటం లేదు అన్నారు. ప్రధానంగా ఫిర్యాదులన్నీ జాబితా కూర్పు పైనే ఉన్నాయి అన్నారు. మండలంలోని చాలా గ్రామపంచాయతీల నుంచి ఇప్పటికే అనేక ఫిర్యాదులు వచ్చాయి అన్నారు. ఎన్నికలు పార్టీలకతీతంగా జరుగుతున్నప్పటికీ స్థానిక ఎన్నికలను రాజకీయ పార్టీలు ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాయో అధికారులకు తెలుసు అన్నారు. ఓటింగ్ కూడా ఎంత ఉద్రిక్తంగా ఉంటుందో కూడా తెలియని విషయం కాదు అన్నారు. గ్రామపంచాయతీలలో ప్రతి వార్డు వారిగా ఎన్నిక జరుగుతుంది అన్నారు. వార్డుల వారీగానే ఎన్నికల జాబితా తయారవుతుంది అన్నారు. అందుకే ప్రతి వార్డుకు తయారు చేసే ఓటర్ల జాబితా పొరపాట్లకు తావు లేకుండా ఉండాలి అన్నారు. సెప్టెంబర్ రెండో తేదీన తుది జాబితా నాటికైనా అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని ఎటువంటి రాగద్వేషాలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా వెల్లడవుతుందేమోనని వేచి చూడాలి అన్నారు.




# సత్తుపల్లి నియోజకవర్గానికి 15 కోట్లు మంజూరు...

**న- రహదారులకు మహర్దశ: ఎమ్మెల్యే**

సత్తుపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త :



సత్తుపల్లి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుంచి రహదారులు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న గ్రామాలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కృషితో ఆయా గ్రామాల రహదారులకు మోక్షం కలిగింది. బీటీ రోడ్ల నిర్మాణానికి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సి ఆర్ ఆర్ పథకం కింద 15 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. మంజూరైన నిధులు ఈ దిగువ తెలిపిన గ్రామాల్లోని పనులకు ఖర్చు చేయనున్నారు. కల్లూరు మండలం లోని పేరువంచ నుండి కుప్పనగుంట్ల గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి ఏడు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ గ్రామాల ప్రజలు, రైతులు పంట పొలాల మధ్య గత 50 సంవత్సరాలుగా బీటీ రోడ్డు కోసం ఎదురుచూస్తున్నటువంటి వారికి నేడు ఎమ్మెల్యే కృషితో మంజూరి అవటంతో ఈ గ్రామాల ప్రజల చిరకాల కోరిక నెరవేరినట్లు అయింది. అదేవిధంగా ఇదే మండలం నారాయణపురం కొత్త నారాయణపురం ఎన్ఎస్పి కెనాల్ లిఫ్ట్ కు రెండు కోట్ల రూపాయలు, నారాయణపురం టు పేరువంచ గ్రామం కు రెండు కోట్ల రూపాయలు, నారాయణపురం టు కొర్లగూడెం ఆర్ అండ్ బి రోడ్డు టు రామకృష్ణాపురం వరకు బి టిరోడ్ నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలు చొప్పున మొత్తం నియోజకవర్గానికి 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు క్యాంప్ కార్యాలయం తెలిపింది. నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు, రెవెన్యూ గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజం...

**- ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతికుమార్**

సత్తుపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త :

సత్తుపల్లి జె.వి.ఆర్ ఎస్ అండ్ పిసి కార్యాలయంలో యాక్టింగ్ ఇన్స్పెక్టర్ బండెల విజేందర్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు ఆదివారం జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మేనేజర్ ఆపరేషన్స్ కళ్యాణ్ రామ్, సంక్షేమ అధికారి దేవదాస్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ హాజరయ్యారు. అనంతరం తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని సింగరేణి సంస్థలో ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ చాలా కీలకమని, సెక్యూరిటీ సిబ్బంది అందరూ రక్షణ క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. సత్తుపల్లిలో విధులు నిర్వహించి జమీదార్ ప్రమోషన్ ల బదిలీపై భూపాలపల్లి ఏరియాకు వెళ్తున్న రవీందర్ రెడ్డి , ఆర్.జి3 ఏరియాకు వెళుతున్న తోట మల్లేష్ లను ఐఎన్టీయూసీ




బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ వారి బృందం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇతర ఏరియా నుండి వచ్చిన దేవదాస్ , రాజేశం జమీదార్ లకు స్వాగతం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు సురేష్, ఐ.వి రెడ్డి, కనకయ్య, నాయకులు రామచందర్, మురళి, నరేందర్, పొట్టి కిరణ్, షట్రక్ బాబు, మోసిన్ ఇతర ముఖ్య నాయకులు, సెక్యూరిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బిజెపి శిఖండి పాత్ర...

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు**

సత్తుపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి పార్టీ శిఖండి పాత్ర పోషిస్తూ బి సి రిజర్వేషన్లకు అడ్డుపడుతుందని ఇదే పద్ధతి కొనసాగితే తెలంగాణలో బిజెపికి పుట్టగతులు ఉండవని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ హెచ్చరించారు. ఆదివారం దండు పత్రికలతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు సాగుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్కు పంపటం మరల అసెంబ్లీలో జీవో తయారు చేయడం శుభపరిణామని బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధితో పని చేస్తున్నందుకు సిపిఐ పార్టీ ధన్యవాదాలు తెలిపింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల పట్ల ఉన్న ప్రేమ దిన్ని బట్టి అర్థమవుతుందని రేవంత్ రెడ్డికి




ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేయాలని ప్రయత్నం చేస్తుంటే బిజెపి పార్టీ శిఖండి పాత్ర పోషిస్తూ గవర్నర్ను సైతం అడ్డుపెట్టుకుని రాజకీయాలు సాగిస్తుందని కుట్రలు కుతంత్రాలు మానుకొని బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి తన పద్ధతి మార్చుకొని గవర్నర్ చేత ఆమోదింపజేసి పార్లమెంటులో బిల్లు పాస్ చేయించి రాష్ట్రపతి చేత ఆమోదల ముద్ర వేయించడం యించడం ద్వారా బీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా దేశంలో కులగడన చేపట్టి జనాభా ప్రతిపదికన రిజర్వేషన్లు ప్రకటించాలని తద్వారా బీసీ ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.

# గణేశుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న పసుమర్తి

**కల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పడమర లోకవరం, కల్లూరు బొడ్రాయి సెంటర్, వీరబ్రహ్మేంద్ర నగర్, ఖాన్ ఖాన్ పేట, బొమ్మరిల్లు కాలనీల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, కళ్యాణపు వెంకటేశ్వరరావు, కుసునూరు బాల నాగేశ్వరరావు, దామల రాజు, అంగోత్ శీను, బాలాజీ,కంభంపాటి పుల్లాచారి, ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు, బొల్లం ఉపేందర్ గౌడ్, గుమ్మడిదల ప్రవీణ్, కొత్తపల్లి వీరేంద్ర, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆ వినాయకుని ఆశీర్వాదం వారిపై ఉండాలి

కల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:



ఆ వినాయకుని ఆశీర్వాదం వారిపై ఉండాలని, మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, లక్కినేని రమేష్ అన్నారు. ఆదివారం చంద్రుపట్ల రోడ్డులో గల బొమ్మరిల్లు నందు వినాయక పూజా కార్యక్రమంలో వారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులను పేరుపేరునా మందలించి, ఉత్సాహంగా స్థానికులతో మమేకమై వినాయక కమిటీ వారితో మాట్లాడి ఉత్సాహాన్ని కలిగించారు. ఈ సందర్భంగా వారు ఆ వినాయకుని ఆశీర్వాదం వారిపై ఉండాలని, అందరూ చల్లగా ఉండాలని, పాడిపంటలతో పిల్లలు పెద్దలు ఆయురారోగ్యాలు మంచిగా ఉండాలని ఆ దేవున్ని కోరుకున్నారు.

# స్వామివారికి 36 కేజీల మహాలడ్డు సమర్పణ

పెనుబల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త:



పెనుబల్లి మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల మహోత్సవ కార్యక్రమానికి స్వామి వారికి మహా లడ్డు దాత మిట్టపల్లి కిరణ్ కుమార్ పద్మావతి కుమారులు నితిన్ గాంధీ, దీపక్ గాంధీ ఆదివారం స్వామి వారికి 36 కేజీల మహాలడ్డు ను సమర్పించారు. మహాలింగార్చన, శివునికి అభిషేకం కార్యక్రమాలకు విచ్చేసిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల సమక్షంలో మంత్రోచ్ఛరణల మధ్య మహా లడ్డూను స్వామివారికి అందజేశారు. ఈ సందర్భంగా మహాలడ్డు దాతను అభినందించారు.

# విద్యార్థుల ముందే ఉపాధ్యాయులు డిష్యుం డిష్యుం.!..

**గిరిజన గురుకుల పాఠశాలలో వ్యక్తిగత కక్షతో ఒకరిపై మరొకరు దాడి.!..**

**పరస్పరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.!**




*తిరుమలాయపాలెం, ఆగష్టు 31(ప్రభాత వార్త)*

బావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే డిష్యుం డిష్యుం అంటూ ఒకరిపై మరొకరు కొట్టుకుని ఇరువర్గాలు పరస్పరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్న వైనం తిరుమలాయపాలెం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మండలంలోని మాదిరిపురం తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో వినాయక చవితి సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి గురుకుల పాఠశాలలో వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించారు.విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగకుండా ఉండేందుకు ప్రతిష్టించిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయాలని ప్రధానాచార్యులు నిర్ణయించారు.ఈ నేపథ్యంలో నిమజ్జనం చేసే విషయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ కి,జంతుశాస్త్రం అధ్యాపకులుకి మధ్య జరిగిన వాగ్వాదం కాస్త ముదిరి వివాదంగా మారి ఒకరి పై మరొకరి దాడి చేసుకునే వరకు వెళ్లింది.నిమిషాల వ్యవధిలో జరిగిన గొడవను గమనించిన తోటి ఉద్యోగులు ఆపే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.గొడవ మొదలైందిలా..!వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు రావాలని జంతుశాస్త్రం అధ్యాపకులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ ని పిలిచారు.చైల్డ్ ఇన్ఫో లో భాగంగా విద్యార్థుల వివరాలను యు డైస్ ప్లస్ లో ఆన్ లైన్ చేసే పనిలో ఉన్నానని నిమజ్జనం చేయడానికి రాలేనని ఆయన తెలిపారు.ఈ విషయంలో మొదలైన గొడవ పెద్దదిగా మారి విద్యార్థుల ముందే ఒకరికొకరు గల్లా పట్టుకొని పిడి గుద్దులు గుద్దుకున్నారు.సమాజంలో ఆదర్శంగా ఉంటూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థుల ముందు గొడవలకు దిగి విద్యావ్యవస్థకే మచ్చ తీసుకువచ్చేలా వ్యవహరించడం శోచనీయం. ఈ విషయంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేము భాస్కర్ ను చరవాణిలో వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ ఎత్తలేదు.గురుకుల పాఠశాలలోనే బాహాబాహీకి దిగిన వ్యవహారం పై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



*కొణిజర్ల ఆగస్టు 31 ప్రభాత వార్త:*

మండలంలోని మెకాలకుంట గ్రామ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పదవీ విరమణ చేస్తున్న ఉపాధ్యాయురాలు శ్రీమతి పంతంగి నాగమణి,తో పాటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ గ్రామస్తులు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదివారం జరిగిన ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించారు.బడి లేని ఊరిలో సాగిన విద్య నుండి బడి గుడి వరకు వ్యవసాయ నేపథ్యం నుండి మొదటి తరం విద్యార్థులు ఉపాధ్యాయులుగా పోలీసులుగా సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా ప్రైవేటు ఉద్యోగులుగా ఈ గిరిజన గ్రామం నుండి ఎందరో విద్యార్థులు స్థిరపడి వివిధ హోదాల్లో ఉన్నారు.ఊరికి మొదటి తరం పూర్వ విద్యార్థులు తర్వాత తరం విద్యార్థులకు మోటివేషన్ లాగా ఉండాలనే ఉద్దేశంతో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా గ్రామస్తులందరు సమక్షంలో నిర్వహించారు. పాఠశాలలో పని చేసినటువంటి పూర్వ ఉపాధ్యాయులైనటువంటి శ్రీమతి పంతంగి నాగమణిపదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఇదే పాఠశాలలో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులను కూడా గ్రామస్తులు సత్కరించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు అబ్రహం శ్రీమతి శ్రీలత లీలావతి విజయశీలహాజరై గ్రామస్తులు యొక్క సేవలను కొనియాడి తమ విద్య ద్వారా ఎంతో మంది ఈ గ్రామంలో భావి భారత పౌరులుగా తయారు కావడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు.పూర్వ విద్యార్థులు బాలు ఆదినారాయణ రాము కృష్ణ కాంత్ శ్యామ్ బాల్య మదన్ మాన్సింగ్ మురళి పాల్గొన్నారు.

## రాజేశ్వరపురంలో 40 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



*నేలకొండపల్లి, ఆగష్టు 31 ప్రభాతవార్త:*

రాజేశ్వరపురం గ్రామం నందు ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్ ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలను ఆయన కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, ఎర్రబోయిన నర్సయ్య, బచ్చలకూరి నాగరాజు, నంబూరి రామారావు, పూర్ణ, త్రీష్టి శ్రీనివాసరావు, రమేష్, వీరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*నేలకొండపల్లి, ఆగష్టు 31 ప్రభాతవార్త:*

రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. నేలకొండపల్లివ్యవసాయ మార్కెట్ నందు ప్యాడీ డ్రైయర్, ఆటోమేటిక్ ఫ్యాడీ క్లీనర్ వినియోగం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రైతులు ధాన్యం ఎండబెట్టటం కోసం ఇబ్బందులను తొలిగించేందుకు మిషన్ ద్వారా త్వరగా డ్రై చేసుకోవచ్చునని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటికి డ్రయ్యర్, ఫ్యాటీ క్లీనర్స్ మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు రైతులకు మద్దతు ధరను అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు మద్దతు ధర ను అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డియం యం.ఏ.ఆలీం, సివిల్ సప్లయిస్ డియం జి.శ్రీలత, మండల ఏవో యం.రాధ,బోదులబండ పిఏసిఎస్ అధ్యక్షుడు అనంతు కాశయ్య, రైతులు నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, బెల్లం శ్రీనివాసరావు, కుక్కల హనుమంతరావు, గరిడేపల్లి రామారావు, వెంకన్న, ఈవూరి శ్రీనివాసరెడ్డి, కడియాల నరేష్, కొమ్మినేని విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మోర్చా నాయకులు ముందస్తు అరెస్టు



*కామేపల్లి, ఆగష్టు 31 ప్రభాతవార్త:*

బిజెపి గిరిజన మోర్చా నాయకులను ముందస్తుగా ఎస్సై బి. సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు.బిహార్ ్లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తలపెట్టిన ఓటర్ అధికార్ యాత్ర లో కాంగ్రెస్ కార్యర్తలు,రాహుల్ గాంధీ దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీని,ఆయన తల్లిని దూషిం చడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర మోర్చా అధ్వర్యంలో హైదరాబాద్ లో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్ళుతున్న గిరి మోర్చా రాష్ట్ర అధికారి ప్రతినిధి భూక్యా శీను నాయక్,కామేపల్లి మండల బిజెపి నాయకులను ముందస్తు గా అరెస్ట్ చేశారు.ముందస్తు అరెస్టు చేయడం పట్ల గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన మండిపడ్డారు.బిహార్లో రాహుల్ గాంధీ సభలో కాంగ్రెస్ కార్యకర్తలు అరుస్తూ మోదీని,ఆయన తల్లిని దూషించడం రాహుల్ గాంధీ రాజకీయాలు మరింత దిగజారిపోయాయని, బిహర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,కాంగ్రెస్ నేతలు ప్రధాని మోడి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని విమర్శించారు.రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు.బిహార్, పశ్చిమ బెంగాల్,అస్సాం రాష్ట్రాలలో అక్రమంగా చోరబడిన బంగ్లాదేశీయుల ఓట్లను తొ లగిస్తే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఇబ్బందో రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు. ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో జర్పల రామారావు, రాయల రమణయ్య,బాలకృష్ణ, పోలూరి రామచంద్ర య్య, కొమ్మినేని భద్రయ్య, మల్లెంపాటి బసవయ్య తదితరులు ఉన్నారు.




## అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*నేలకొండపల్లి, ఆగష్టు 31 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద మంజూరైన ఇళ్ళ నిర్మాణ పనుల పురోగతిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఇళ్ళ లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏఐసీసీ జాతీయ నేత రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బీసీ బిల్లు పెడతామని చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ బిల్లు తీసుకొచ్చినప్పటికి బీజేపీ ప్రభుత్వం సహకరించట్లేదని ఆయన విమర్శించారు. శాసనసభ లో ఆనాడు ఉన్న కొన్ని చట్టాలను సవరణ చేసి 42 శాతం బీసీ బిల్లు ఆమోదింపజేయడం హర్షణీయం అని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు బోయిన వేణు, యడవల్లి నాగరాజు, అనంతు నాగేంద్ర బాబు, గోపి పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం ప్రారంభించిన రాయల

*నేలకొండపల్లి, ఆగష్టు 31 ప్రభాతవార్త:*



వినాయక చవితినవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేలకొండపల్లి నందు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ఆదివారం దాదాపు 1500 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమంను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్తుంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ బ్లాక్ కమిటీ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, బోయిన వేణు, యడవల్లి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, కడియాల నరేష్ , బోయినపల్లి శీను, సోమనబోయిన సాయి నవీన్, రాయపూడి రోహిత్, ప్రజాపత్తు విశాల్, ప్రజాపతి తానారాం,గొలుసు పవన్, కైలాసపు గోపి, అనంతు మనోజ్, తాత అఖిల్, మల్లారపు అనూష, ఎడవల్లి సూర్య, గొలుసు వంశీ, ప్రజాపతి దిలీప్, కొండా ఉపేందర్, లలిత్, శ్రీరామ్, కాసాని మహేష్, జెర్రిపోతుల బాబి తదితరులు పాల్గొన్నారు.

# వెనుకపడ్డ భద్రాద్రి

<u>భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త</u>

హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్ ఐఏఎస్, అధికారులు ప్రజాప్రతినిధులు ఉత్సాహంతంగా పనిచేయటానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల తీరును,అధికారుల పనితీరును ప్రామాణికంగా తీసుకుని ఆయా జిల్లాలకు ర్యాంకులు కేటాయిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఒకింత నత్త నడకనే నడుస్తుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మొదటి,రెండవ విడతలో 15260 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినాయి.మొదటి, రెండవ విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లులో 6157 బేస్మెంట్ లెవల్ పూర్తి అయినాయి.మొదటి,రెండవ విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లులో 475 స్లాబ్ లెవల్ పూర్తి అయినవి. ఈ సమాచారం జిల్లా హౌసింగ్ పిడి వారి నుండి సేకరించబడింది.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గడచిన నెలలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో చేసిన కృషితో రాష్ట్రంలోని పలు జిల్లాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది.ఆ జిల్లాలలో కొన్ని నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించుకొని అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకెళుతున్నారు.ఈ క్రమంలో ఆగస్టు నెలలో ప్రథమ స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లా,ద్వితీయ స్థానంలో జనగామ జిల్లా, తృతీయ స్థానంలో ములుగు జిల్లా ఉన్నాయి.కానీ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత కీలకంగా ఉండే భద్రాద్రి జిల్లాలో ఈసారి మొదటి మూడు స్థానాలలో స్థానం సంపాదించలేకపోయింది.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు ఈ పథకం కింద ఎంపికైన రోజు నుండి 45 రోజులలో ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయటం, బేస్మెంట్ లెవల్ వరకు నిర్మాణం చేపట్టటం, స్లాబ్ లెవల్ వరకు నిర్మాణం చేపడం వంటి అంశాలను ప్రాథమికంగా పరిగణలోకి తీసుకుంటారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణా ర్యాంకులో వెనకబడ్డ భద్రాద్రి జిల్లా**

**తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాకి ప్రథమ స్థానం**

**ద్వితీయ స్థానంలో జనగామ జిల్లా**

**తృతీయ స్థానంలో ములుగు జిల్లా**

**సెప్టెంబర్ నెలలో అయిన ర్యాంక్ మెరుగుపడెలా అధికారులు కృషి చేస్తారా**

**ధరల మంటలపై అధికారులు సమీక్ష జరపని అధికారులు..**

**మండుతున్న ఇటుక, ఇసుక ధరలు**

**అదే దారిలో సిమెంటు, స్టీలు ధరలు**

**జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేని ఇటికబట్టీలు ఎన్నో**

**ధరల నియంత్రణ చేయలేకపోతున్న అధికార యంత్రాంగం**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో అధికారులు మామేకం కావాలి**

**క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి**

**అధికారులు అనునిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**ఆధార్ టెక్నికల్ సమస్యల వల్ల ఆలస్యం అయిన బిల్లులు**

### ధరల మంటలపై అధికారులు సమీక్ష జరపని అధికారులు..

భద్రాద్రి కొత్తగూడెం జల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా ఉపందుకోగానే ఇటుక,స్టీలు,సిమెంటు, కంకర వ్యాపారస్తులు ధరలను అమాంతం పెంచేశారు. సుమారు 5 రూపాయలు పలికే మట్టి ఇటుక ధర నేడు ఏడు రూపాయల పలుకుతుంది. 18 రూపాయల పలికే ఫ్లై యాష్ బ్రిక్స్ ధర నేడు 22 రూపాయల పలుకుతుంది.క్వింటా స్టీల్ ధర అమాంత 4 వేల రూపాయలకు పైగా పెంచేశారు. ఈ ధరలు స్థానికంగా మాత్రమే. దూరం పెరిగేకొద్దీ ధరలకు మరింత రెక్కలు వస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న మట్టి ఇటుక బట్టీలకు, ఫ్లై యాష్ బ్రిక్స్ బట్టి లకు ప్రభుత్వ అనుమతి లేకపోయినా సంబంధిత శాఖ అధికారులు ఈ సమయంలో ధరల నియంత్రణ చేయలేకపోవడం అధికారుల పనితీరుకు పరాకాష్టగా నిలుస్తుంది.

### మొక్కుబడిగా ధరల నియంత్రణ కమిటీలు..

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే గృహ నిర్మాణానికి సంబంధించిన సామాగ్రి అందించేలా చూసేందుకు ప్రభుత్వం జిల్లా మండల స్థాయిలో ప్రత్యేక ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మండల స్థాయిలో ఎంపీడీవో,తహసిల్దార్, గృహ నిర్మాణ శాఖ ఏఈ, కార్మిక శాఖ అధికారులతో కూడిన కమిటీ ఉంటుంది. జిల్లా స్థాయిలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ, ఏడి మైనింగ్, హౌసింగ్ పిడి, జడ్పీ సీఈవో, కార్మిక శాఖ సహాయ కమిషనర్ లతో కూడిన ధర నియంత్రణ కమిటీ ఉండాలి. అయితే ఈ కమిటీలు జిల్లాలో ఉత్సవ విగ్రహాలలాగే ఉన్నాయనే ఆరోపణలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుండి వినపడుతున్నాయి.

అనధికారిక వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు అధిక ధరలకు గృహ నిర్మాణ సామాగ్రి విక్రయిస్తున్నా ధరల నియంత్రణ చేయకపోవడం వల్లే ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు వేగవంతంగా గృహ నిర్మాణం చేపట్టడంలో వెనక పడుతున్నారనే సమాచారం ఉంది. బేస్మెంట్, స్లాబ్ లెవల్ వరకు ఇంటి నిర్మాణం చేపట్టిన తర్వాత క్షేత్రస్థాయిలో అధికారులు లబ్ధిదారుని డాటా అని పై ఉన్నతాధికారులకు చేరవేసే క్రమం నత్త నడకన సాగుతుందని సమాచారం.జిల్లా కలెక్టర్, సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ధరల నియంత్రణ చేసి, సకాలంలో లబ్ధిదారుడికి బిల్లులు అందజేయగలిగితే భద్రాద్రి జిల్లాను అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విభాగంలో అగ్రస్థానంలో నిలబెట్టవచ్చు.

# సైక్లింగ్ ఓపెన్ కేటగిరిలో ఎస్సైకి మొదటి బహుమతి

<u>లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 31 - ప్రభాతవార్త:</u>

నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఆదివారం నిర్వహించిన సైక్లింగ్



ఓపెన్ కేటగిరిలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి మొదటి బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఆయన బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వాసులు, క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

# సర్పాలు అడవిలో విడిచిపెట్టిన ప్రాణధార ట్రస్ట్

<u>కొత్తగూడెం టౌన్, ఆగస్టు 31 - ప్రభాతవార్త:</u>

ఇళ్లల్లో పట్టిన పలు రకాల సర్పాలను ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ సభ్యులు ఆదివారం అడవిలో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు కొత్తగూడెం కార్పొరేషన్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీ ప్రాంతం కావడంతో సర్పాల సమస్య ఎక్కువగా ఉంటుంది.నిత్యం పాములు ఇంట్లోకి వచ్చాయని హెల్ప్ లైన్ కు ఫోన్లు వస్తూ ఉన్నాయి అందులోనూ వర్షాకాలం నీటి ప్రవాహం వల్ల



సర్పాలు ఆవాసాలు కోల్పోయి ఇళ్లలోకి చేరతాయి ఈ కాలంలో రాత్రులు నేలపై నిద్రించకూడదు ,ఇంటి కిటికీలు తలుపులకు సన్నటి జాలి అమర్చు కోవడం మంచిది. రాత్రుళ్ళు టార్చ్ లైట్ వెలుగు ఉండాలి అని సూచనలు చేశారు. ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ సభ్యులు మధు, మహేష్, దత్తు, ముజఫర్, సంగయ్య,ప్రవీణ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పట్టిన సర్పాలను అడవిలో వదిలారు.

# సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమదోపిడీకి రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన కారణం

## - సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్

<u>కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:</u>

కొత్తగూడెం బీఎంఎస్ భవనంలో ఆదివారం సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కార్పొరేట్ ఏరియా కార్యదర్శి రాకేష్ అధ్యక్షతన వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎబికెఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు పి. మాధవ నాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టి.ఎస్. పవన్ కుమార్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జి.వి. కృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల సవరణ జరగకపోవడం వలన సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమదోపిడీకి రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన కారణమని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కనీస వేతన సవరణ చేయలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా కనీస వేతన చట్టంలో ఎలాంటి మార్పులు చేయకపోవడం వలన కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల చట్టాన్ని తక్షణమే సవరించి కాంట్రాక్ట్ కార్మికులకు తగిన జీతభత్యాలు, బోనస్, వైద్య సౌకర్యాలు, పెన్షన్, తదితర హక్కులను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాల ప్రకారం రోజువారీ హన్సిక్ కార్మికులకు ..1283 చెల్లిస్తుంటే, సింగరేణిలో మాత్రం కేవలం ..580 మాత్రమే చెల్లించడం అత్యంత అన్యాయమని అన్నారు.కనీసం ..25,000 నెలవారీ జీతం ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బోనస్, వైద్య సదుపాయాలు, నివాస క్వార్టర్లు సౌకర్యం, సామాజిక భద్రత వంటి హక్కులు కూడా తక్షణమే అమలు చేయాలని కోరారు.ఈ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 12న సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు జరగబోయే మహాధర్నాను జయప్రదం చేయాలని అన్ని కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షురాలు తోటి నిర్మల, ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు రాకేష్, గణపతి, రాజశేఖర్, శేష సాయి, నవీన్, రాంప్రసాద్, రఘు, సురేష్, నాగవల్లి రాజేష్, కృష్ణ, మాధురి, మానస, వెంకటరమణ, సుమ, కనకలక్ష్మి, గాయత్రి, నాగమణి, జయ, కళ్యాణి, ప్రవళిక, అశ్విని, నాహిద్ రాము, శేఖర్, రాజు, పాష, విజయ్, రాజశేఖర్, సంతోషి, తదితరులు పాల్గొన్నారు.






విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఖమ్మం రూరల్,
ఖమ్మం కార్పొరేషన్, ఏన్కూర్
భద్రాద్రి కొత్తగూడెం : జూలూరుపాడు,
సుజాతనగర్, టేకులపల్లి

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364